

తప్పనిసరి



మోలియర్

"మోలియర్" ఒక ఫ్రెంచికవి; నాటకకారుడు; నటుడు. అతని పుట్టుక 1622; మరణము 1673. హాస్యరస ప్రపంచంలో అతనిది పెద్ద పేరు. అతడు సుమారుగుముప్పై ప్రదర్శనాలు వ్రాశాడు. అతని కథాసందర్భం అపూర్వం; చమత్కారం అఖండం; అనుభవం అపారం; భాషాజ్ఞానం అద్వితీయం; హేళన తీవ్రం. "అప్పుడు" తన దేశంలో ఉండే సంఘముయొక్క దురాచారాలున్నూ, వ్యక్తులయొక్క అవగుణాలున్నూ, అతడు పరిహసించి వ్రాసినా, శాశ్వతత్వం ఇచ్చే లక్షణాలు కొన్ని అతని రచనలో ఉండడం వల్లే, నేటి వరకూ అతని ప్రదర్శనాలు అన్యదేశీయుల్ని కూడా ఆకర్షిస్తున్నాయి. ఈ ప్రదర్శనాల్లో ఉన్న విశేషాలు ఆ మోలియర్ వి; దోషాలు అనువాదకులవి. అట్లా ఒప్పుకోవడమే అనువాదకుల యొక్క ధర్మం.

తప్పనిసరి

["మోలియర్" రచియించిన ప్రహసనాలలో ఒక ప్రహసనానికి ఇది అనుసరణం, చాలాభాగం అనువాదం. ఇది 27-8-30 తారీఖున, ఆర్ట్సుకాలేజీలో, ఒక సమావేశ సందర్భంలో మొదటిసారి ప్రదర్శించారు.]

పాత్రలు.

1. శానయ్య—తప్పనిసరి వైద్యుడు
2. వనమయ్య—మధ్యవర్తి
3. జాలయ్య—గృహస్థు
4. చలమయ్య } జాలయ్య నౌకర్లు
5. చింతయ్య } జాలయ్య నౌకర్లు
6. కాశీ—లలితకి ప్రియుడు.
7. మరకమ్మ—శానయ్య భార్య
8. లలిత—జాలయ్య కూతురు

పాత్రధారులు.

1. శానయ్య—పాలగుమ్మి వీరభద్రేశ్వరరావు
2. వనమయ్య—మంగిపూడి మందేశ్వర రావు
3. జాలయ్య—ఆచంట వెంకటసుబ్బారాయుడు
4. చలమయ్య—ముద్దిరాల సత్యనారాయణరావు
5. చింతయ్య—పుచ్చా పూర్ణానందం
6. కాశీ—టి. వి. చలపతిరావు
7. మరకమ్మ—మద్దూరి శ్రీరామమూర్తి
8. లలిత—టి. వి. కృష్ణరావు

1వ రంగం

[శానయ్య మరకమ్మలు రంగముమీదికి దెబ్బలాటలో రావాలి]

శానయ్య—తెలిసిందా! మనదగ్గిర అల్లాంటివి చెల్లవ్! అనవలసింది నేను, వినవలసింది నువ్వు.

మరకమ్మ—ఇదిగో చెబుతున్నాను. నా యిష్టంవచ్చినట్లు నువ్వుఉండాలి. కోరికోరి నేను నిన్నుకట్టుకుంటా నీరాలుగాయి చేష్టలు అనుభవించడానికి కాదు.

శానయ్య—దైవమా! పెళ్ళాంఅనేపదార్థాన్ని కలిగి ఉండడంలో ఎంత బాధ పెట్టితివిరా! అందుకనే పెద్దలన్నారు—స్త్రీ అనే టువంటి శక్తికంటె శాకినీఢాకినీలు నయం అని!

మరకమ్మ—పెద్దమనుష్యులమాట పట్టుకుని ఈచిన్నజ్ఞాని ఏం ఊరేగుతున్నారండీ!

శానయ్య—జ్ఞాని అంటే! కాకపోవడవేం? రోజులు బాగుండక వర్తమానకాలంలో కష్టాలు కొట్టుకుంటే ఏమన్నాను! ఈప్రస్తుతం కష్టాలు కొట్టేవాళ్ళల్లో, ఈ భూప్రపంచంలో నాతో సరిసమానంగా దేన్నిగురించి అయినా సరే వాదించగల చవటనిగాని, నాకుమల్లే ఒక గొప్పగాయకుడి దగ్గిర ఆరేళ్ళపాటు శృతివేసిన సన్యాసిని గాని, మాటలు ఇంకా రాకుండానే సంస్కృతం యావత్తూ అప్పగించగల దద్దమ్మని గాని, చూపించు! సవాల్! మీసం మీద చెయ్యి!

మరకమ్మ—ఇదేంఘోరణమ్మా! ఏదేనా జాడ్యమేమో!

శానయ్య—ఓసి నీకు జాడ్యం రానూ! మరకమ్మ పని పహిలాపచ్చీస్‌గా ఉంది!

మరకమ్మ—'సరే' అని నే నీ పెళ్ళికి ఒప్పుగున్నది, ఎంత పాపిష్ఠి గడియోకదా!

శానయ్య—ఇల్లా నా నాశనానికోసం నాచేత ఒప్పించిన ముసిలివాడు ఎంతపాపిష్ఠి కుంకోగద!

మరకమ్మ—మనపెళ్ళి గురించి నువ్వల్లా ఎందు కేడుస్తావు? నేను పెళ్ళాంగా దొరకినందుకు నువ్వు ఆపరమేశ్వరుడికి అనవ తతం మొక్కుతూండొద్దూ! నాలంటి పెళ్ళానికి భర్తగా ఉండేటందుకు నీకు అర్హత ఎక్కడేనా ఉండేడిసింది అసలు? ఆలోచించి చూసుకో!

శానయ్య—అవును, మరే, నువ్వన్నట్టు! నువ్వు నాకు ఎక్కడలేని గౌరవం తెప్పించావు! పెళ్ళినాడే నాకు కడుపు నిండిపోయింది. అయ్యో? బతుకు! నన్నా కట్టే కదపకు, ఈ మాటా అనూరాల రేగచ్చు! మరి...

మరకమ్మ—మరి! ఏమిటి నువ్వనబోయేది?

శానయ్య—చాల్లేస్తూ! ఆగు. నాకు తెలిసిందేదో నాకో తెలుసు. వెనక నువ్ చేసిన పూజాఫలమే నేను నీకు పట్టు పడడం.

మరకమ్మ—నువ్వు నాకు దొరకడం నాఅదృష్టం పండడం వల్లా? నీపిండం! చిప్పాదొప్పా చేతికి తెచ్చావ్, పోకిరీవి,

దగాకోరువి, లుచ్ఛావి, నా ఆస్తియావత్తూ తినేశావ్!

శానయ్య—శుద్ధఅబద్ధం, శుద్ధఅబద్ధం. నీఆస్తి తిన్లేదు. ఇది చేశాను (బొటనవేలు నోటికేసి చూపిస్తాడు.)

మరకమ్మ—ఇంతింత పోస్తూనే అమ్మకానికిపెట్టి ఇల్లంతా ఓకడకి తెచ్చావ్!

శానయ్య—దాన్నే ఉన్నదాల్లో సద్దుకోడం అంటారు.

మరకమ్మ—చెప్పుగుంటే సిగ్గు, (హావ్వ) పడుకునే మంచం కుక్కికూడా అమ్మేశావ్!

శానయ్య—పోనీ, నువ్వు మెంకరాగే లేవమ్మ!

మరకమ్మ—చివరికి కొంపలో పూచికపుడకంతేనా లేకుండాచేసి,...

శానయ్య—పోనీ, ఎక్కడికేనా వెళ్ళడానికి దానికి, తేలిగ్గా ఉంటుంది!

మరకమ్మ—అహోరాత్రాలు తెగతాగుడు, ఏక జూదం!

శానయ్య—విచారం అనేది మనస్సుకి తెలికుండాను!

మరకమ్మ—ఇంట్లో ఎటుచూసినా పిల్లలుగదా, ఏమిటి దరి? వీళ్ళని ఏం జెయ్యను?

శానయ్య—ఆలోచనెందుకు, ఏదో ఓటి చెయ్!

మరకమ్మ—నెత్తిమీద నలుగురు పిల్లలున్నారు!

శానయ్య—దింపి నేలమీన నుంచోపెట్టు, పోనీ!

మరకమ్మ—అస్తమానం వాళ్ళు అన్నంకోసం రాగాలే!

శానయ్య—అన్నం అడిగినప్పుడల్లా అట్టు తిరగేస్తూంను. అదిగో పొన్నుకర్ర. ఋంను నేను పూర్తిగా తినేసి తాగేసిన తరవాత, మిగిలిందాన్లో మీాగడున్నానని, అంతా జుట్టు వలిసిందే, నే నడ్డన్నానా?

మరకమ్మ—కాలం ఎప్పుడూ ఓమోస్తనుగానే ఉండదోయ్, తాగుబోతు సన్యాసి!

శానయ్య—ఓసెవ్, పెళ్లాం, నువ్వు కోంచెం జోరు తగ్గాలి; తగ్గించు.

మరకమ్మ—నీ మత్లోష్టలూ దాస్యాలూ నేను పడాలనా, నీ నాటు!

శానయ్య—కోపం ఆక్టేముదరనీయకు, ప్రేయసీ!

మరకమ్మ—నీ నర్కం నువ్వు ఆచరించడం లేదు. నీకు స్మారకం లేను. నిన్ను స్పృహలోకి దింపడం నాకు తెలియదనే నీ ఊహా?

శానయ్య—ప్రియభార్యా! నాకూ కోపం అనేది ఉండక పోదు, గాన్ని తగలెయ్యా! పైపెచ్చు, జబ్బు మెత్తిరిగి ఉంది.

మరకమ్మ—ఈ బెదిరింపులు ఎరుగుదుం!

శానయ్య—ఓసి చిట్టీపొట్టీ! చిలకలకొలికీ! నీ వీపు చిట చిటలాడు తోందా?

మరకమ్మ—నువ్వంటే నాకు చీమంతైనా భయంలేదు. కనబడుతోందిగా!

శానయ్య—హా ప్రియురాలా, అర్ధాంగీ! దెబ్బలు నా సొమ్ము. అల్లాంటి నా దెబ్బల సొమ్ము తిరిగి నాకు ఋణపడి ఉండాలనా నీ తొందర !

మరకమ్మ—ఈ మాటలకి నేను జడుస్తానా ?

శానయ్య—నా కోర్కులు పంటూ ! నీ కణతమీద ఒక్కటి ప్రయోగించడానికి అనుజ్ఞ ?

మరకమ్మ—తాగుబోతా !

శానయ్య—తంతాను !

మరకమ్మ—సారాపీపా !

శానయ్య—చావగొడతాను

మరకమ్మ—దరిద్రగొట్టా !

శానయ్య—చితకకొట్టేను గనక !

మరకమ్మ—నామిత్రద్రోహీ, దాంబ్రికా, దగాకోర్, పిరికి పందా ! అభాంద్రా ! షాడ్ ! టోపీదార్ !

శానయ్య—అయితే సిరి కావాలి (కర్రతో పెళ్ళాన్ని బాత్తాడు.)

మరకమ్మ—(గోల పెడుతూ) అయ్యో ! అయ్యో !

శానయ్య—నాలిని కట్టడానికి గత్యంతరం లేకపోతే చావనామరి ?

(చెయ్యిచాచి, ఆగమని సంజ్ఞచేస్తూ వనమయ్యవస్తాడు.)

వనమయ్య—ఆగాలి ! తగ్గాలి ! ఉండాలి! మానిషివా దున్నపోతువా ? ఎవడు చెప్పాడయ్యా నీకు ? ఎవడేనా నవ్వి

పోయేను గనక. సెబాసు! ఛీ! ఛీ! ఇల్లాంటయ్యా పెళ్ళాన్ని చావగొట్టడం!

మరకమ్మ—(నడుము మీద చేతులు పెట్టుకుని, నిదానించి, పక్కచూపులు చూసి, వనమయ్యని వెక్కి తిరిగి, నవ్వించి, చివరికి అతణ్ణి ఒక్క చెంపకాయ వే.)

ఒకవేళ నన్ను కొట్టగలందులకు, ఆయన్ని నేనే ప్రార్థించి ఉంటే అప్పుడు? అప్పుడేమంటావు, వనమయ్యా!

వనమయ్య—(ఆలోచిస్తూ) ఓహో! అల్లా అయితే మంచిదే, ముఖమ్మాటం మంచిది!

మరకమ్మ—ఇక్కడ నీ పోలి ఏముంది?

వనమయ్య—తేడండి, బుద్ధితక్కువ నాదే.

మరకమ్మ—నువ్వు తగ్గు వాజమ్మలాగ, వేళ్ళు చెప్పొచ్చావు, మొగుడు పెళ్ళాన్ని ఇష్టం వచ్చినట్టు చావ గొట్టకూడదా?

వనమయ్య—నేను నిష్క్రమిస్తానికీ, అమ్మా!

మరకమ్మ—నీ సమాధానం ఏమిటో చెబుదూ?

వనమయ్య—సమాధానం ఏముంది ఇహ, నా ప్రార్థం.

మరకమ్మ—నాటకంలో పుడకలా అడ్డొచ్చావు గాని, నీకు హక్కేమిటిల్లా రావడానికి?

వనమయ్య—ఏమీ లేదు.

మరకమ్మ—ఈ పాటి నీ పని నువ్వుచూసుకో,

వనమయ్య—ఇంకేముంది మాట్లాడానికి.

మారకమ్మ—నేను దెబ్బలు తింటాను. నాయిష్టం.
(అది మీదమీదకి నడుస్తుంది)

వనమయ్య—విశ్వేవంలా ఉందమ్మా. తిను.

మారకమ్మ—అల్లాంటప్పుడు నీ కేం నెప్పి?

వనమయ్య—నిజమే నమ్మా.

మారకమ్మ—అనవసరపు సంఘర్షాల్లో ఎప్పుడూ ఇల్లానచ్చి పడకు యెద్దు ముద్దు స్వభావం!

(అదిమళ్ళి ఇంకోటి దవడమీద తగిలిస్తుంది. అతను శానయ్యదగ్గరికి పడతాడు)

వనమయ్య—ఏమంటావోయ్!

శానయ్య—ఛీ అవతలకి పో.

వనమయ్య—మరేం!

శానయ్య—పోనీ! పోరా

వనమయ్య—ఒక్కమాట

శానయ్య—ఒక్క దెబ్బ (అని విసిగెత్తి చివరకి వనమయ్యని కర్రతో ఒక్క టేస్తాడు.)

వనమయ్య—(కళ్లాంపెడుతూ) బాబూ! మనసార్తిగా కోరుతున్నాను, నా అపరాధం క్షమించు. కానీ, నీ భార్యని ఇంకా చావగొట్టి చెప్పలుయివ్, కావలిస్తే నేనుకూడా ఓభుజం వేస్తాను.

శానయ్య—అక్కర్లేదు.

వనమయ్య—(దీర్ఘంగా) అబ్బా! అవి మళ్లీ వల్లకాదేం!

శానయ్య—నా యిష్టం వస్తే నే కొడతాను. నా యిష్టం కానప్పుడు నేను కొట్టను.

వనమయ్య—బాగుంది, నాయనా, బాగుంది.

శానయ్య—అది నా పెళ్లాం. అవునా? లేకపోతే నీపెళ్లామా?

వనమయ్య—అబ్బే! ఛ ఛ! నిస్సందేహంగా! ఏదోటా?

శానయ్య—నన్ను ఆంక్ష పెట్టటానికి నువ్వెవడవు?

వనమయ్య—ఆలాగే మరి!

శానయ్య—నీసాయం నాకొద్దు.

వనమయ్య—సుంభాగే, అల్లానే కానీ.

శానయ్య—ఇంకోళ్ల వ్యాపారంలో ఎప్పుడూ పెళ్లాలుండుం గూడ జొరబడరు.

వనమయ్య—చిత్తం.

శానయ్య—ఈపాటి దయచేయండి మరి.

(అని కర్రతో వేస్తాడు. వనమయ్యని పంపేసి తిరిగి పెళ్లాం దగ్గిరికి వచ్చి చెయ్యి పట్టుకోబోతాడు) ఇక చాలు గాని, సంధి చేసుకుందాం.

ఒసే! ఓమాపిల్లా పాపాయీ! ప్రియా! ఆటాపీటా చిల్లరగోర్!

మరకమ్మ—నిజమే పాపం. సంధి చేసుగోవలిసిందే, చావగొడుతున్నాడుగనక!

శానయ్య—దానికేమిటి పోదూ! ఏవీ, చేతులు!

మరకమ్మ—నేను ఇవ్వను.

శానయ్య—ఇవ్వవ్ ?

మరకమ్మ—ఇవ్వను.

శానయ్య—నా చక్కరబొమ్మా !

మరకమ్మ—అయినా సరే, ఇవ్వను.

శానయ్య—అబ్బ ! రమ్మంటేనూ !

మరకమ్మ—ఒక్కనాటికీ ఇవ్వను.

శానయ్య—ఇయ్యి. ఒకటోసార్, రెండోసార్,...ఏం ? మూడోసార్......దోబుచ్చి ! (అని కళ్లు చేత్తో మూసుకుంటాడు.)

మరకమ్మ—నేనివ్వను. నాకు కోపంగా ఉండాలనుంది.

శానయ్య—అబ్బ, రద్దూ ! ఇటులో [illegible]. రా ! రావే !

మరకమ్మ—పోనూ !

శానయ్య—చేతులు ఇమ్మంటూంటే !

మరకమ్మ—నన్ను పెట్టిన బాతనకి !

శానయ్య—సరేసే. అంతమట్టుకునస్తే, కోరుతున్నాను. క్షమించు, చెయ్యి ఏదీ !

మరకమ్మ—సరే. క్షమించాను. (తనలో) ఇంతకి ఇంతా ముట్టచెప్పి తీరాలి.

శానయ్య—ఇది ఓ లెక్కటే వెఱ్ఱిదాన ! ఇవి స్వల్పాలు. అడపాతడపా కర్రదెబ్బలు పడుతూంటేనే గాని, జనానికి అన్యోన్యప్రేమ అతిశయించదు. మరివెడతా ! ఈవేళ అడివి

యావత్తూ మరింటోనే ఉంటుంది. (ఎడమకి వెడతాడు.)

మరకమ్మ—(ఎడమవేపుకే తిరిగిఉండి వెనక్కినడుస్తుంది. కుడివేపుకి ముఖంపెట్టి వెనక్కినడుస్తూ చలమయ్య, చింతయ్యలు ఉంటారు. మరకమ్మ వారినితాకి)

మరకమ్మ—క్షమించాలి. ఏదో పరధ్యాసంగాఉన్నాను. ఓ విషయంగురించి తలకాయ బద్దలుకొట్టుకుంటున్నాను.

చలమయ్య—మాగోడవ మాది. మేమూ ఓ విషయం గురించి బుర్రకాయ బద్దలుచేసుకుంటున్నాం. అది వైనైతే, ఎంతేనాఉంది ఇవాలమటీ !

మరకమ్మ—నాకేమన్నా తెలుస్తుందేమో చెబుతారా ?

చలమయ్య—చెప్పకేం, వినండి. మీాకు తెలియచ్చు కూడాను. మాకు, మాంచి తెలివిగల డాక్టరు కావలి స్తున్నాడు. మా యజమానికూతురికి నోరు పడిపోయింది. వైద్యాలంతా చూడ్డం, మందులన్నీ పొయ్యడం, సూదులెట్టి కట్టడం అన్నీ అయాయి. జవాబు రాలేదు. పెద్దవైద్యా లన్నీ బబ్బున్నాయి గనుక ఏదేనా గోసాయి చిట్కాలవల్ల కుదురుతుందేమో అని చూస్తున్నాం.

మరకమ్మ...(తనలో) మా ఆయనకి బాకీ తీర్చడానికి మంచిఎత్తు దొరికింది. (పైకి) సరిగ్గా అడగవలసిన మనిషినే అడిగారు. ఈ ప్రాంతాన్నే ఒక అద్భుత ప్రజ్ఞగల డాక్టరు ఉన్నారు. వారు ఏ కేసేనాసరే పడతారు.

చలమయ్య—ఎక్కడున్నారో చెప్పి పుణ్యం కట్టుకుందూ!

మరకమ్మ—ఈపక్క అడవిలో వారిప్పుడు విలాసార్థం లీలగా పుడకలు కొడుతూంటారు.

చలమయ్య—ఆయన చెట్లకికూడా వైద్యం చేస్తాడు గావున్రా చింతయ్యా!

చింతయ్య—మరేగా వున్రా, చలమయ్యా! (మరకమ్మతో) అల్లా కొట్టడం ఏమున్నా వనమూలికలకోసమా ఏమిటమ్మా?

మరకమ్మ—ఆయన చాలా అద్భుతుడు. ఆయన చర్యలసాధారణం, చిత్రం, విస్మృతంగా కూడా ఉంటాయి. అతను అవకతవకగా వేషం వేస్తాడు, అజ్ఞానం నటిస్తాడు. అసలా జ్ఞానం లేనట్టుఉంటాడు, భగవంతుడిచ్చిన వైద్యప్రజ్ఞ ఎక్కడో పాతరవేసేసి వచ్చినట్టు కనిపించడం అతనికి సరదా.

చలమయ్య—గొప్పవాళ్ళందరికీ ఇదే రోగం! ఒక్కొక్కడికి ఒక్కొక్క వెర్రి. పాండిత్యం గట్టిపడడానికి వేపకాయంత వెర్రికూడా టంకం పడ్డట్టు పడాలి కాబోలు!

మరకమ్మ—ఈయన వెర్రిఉందే, అది మీరనుకునే దాని కంటె పెద్దసైజు. ఒక్కొక్కప్పుడు మెత్తగా తన్నితేనేగాని తన వైద్యప్రజ్ఞ తనే ఒప్పుగోడు. అతడు మరీ వెర్రికళగా ఉంటే, మీరిద్దరూకూడా చోపానన్ను కర్రాపుచ్చుకుని వాడిని సున్నంలోకి ఎముకలేకుండా బాజాపడితే గాని, ఆయన మనస్సులో ఉన్నది కక్కడు. ఆయనతో మాకు ఏమన్నా పనుంటే, మేం అంతే చేస్తూంటాం!

చింతయ్య—ఇదేంసరదా, ఎక్కడో చవటకంలాఉన్నాడే!

మరకమ్మ—ఏమో! ఉన్నసంగతే. [illegible]సరదా తీరింతరవాత వైద్యంలో మరి ఏముగు!

చలమయ్య—అతని పేరు?

మరకమ్మ—శానయ్య! పల్లెటి చొక్కా, తెల్లటిపాగా ఉంటాయి.

చింతయ్య—మొట్టుకి గిట్టిచాపేనా?

మరకమ్మ—మామూలు వైద్యాలంతా పిదిమివించి వెళ్లింతరవాత, ఒకాదిత్తి శ్రశానాని[illegible] [illegible]కెళ్ళేగాత్రింలో, ఈయన ఎదురుపడి, ఏదో అనుకు, ఒక్కబొట్టు పిడిమిమీద వేసేసరికి, ఆవిడ లేచి గంతులేస్తూ వ్యాఘ్యంచూడా ముసేస్తుంది.

చలమయ్య—ఓసి! మొహం ఈన్నా! గట్టివాడే!

మరకమ్మ—ఓపన్నెండేళ్ళ అబ్బాయి గోపురంమీంచి కింద పడి కాళ్ళూ, చేతులూ, [illegible], పళ్ళూ విరుచుగుని ముక్కలయిపోయిన దరిమిలాని [illegible] వెళ్లి ఏదో తైలం మర్దించుదాం అని సీసా తీస్తూంటేగానే, ఆఅబ్బాయి అనుక్కాని మన్మథుడిలా అయిపోయి, [illegible] పోయాడు.

చలమయ్య—ఓరి పిణ్ణే తగలెయ్యా!

చింతయ్య—వీరు అల్లా అయితే సకల ప్రపంచరోగ నివారకులా!

మరకమ్మ—నిప్పు శకం.

చింతయ్య—అయనే కావాలి మాకు.

మరకమ్మ—అంసు పెట్టినకళ [illegible]టుచెయ్యడానికి నేను మీతో

చెప్పింది మరవకండి, వెళ్ళండి.

చలమయ్య—సరేలే. ఒడికిప్రయోగం తప్ప ఇంకోదారి అక్కర్లేనప్పుడు మాదే రాజ్యం. సెలవ్ మరి!

[మరకమ్మ కుడివేపుకి నిష్క్రమిస్తుంది. చలమయ్య, చింతయ్యలు ఎడమవేపుకి నిష్క్రమించారు] (తెర)

2వ రంగం

(ఎడమనుంచి శానయ్య న, న, న అంటూ రాగంతీస్తూవచ్చి, గొడ్డలి కింద పడేసి, నుదుటిమీద చెమట తుడుచుకుని, కూర్చుని జేబులోంచి సీసా తీస్తుంటాడు. ఎడమనుంచి వచ్చి, చలమయ్య, చింతయ్యలు కుడివేపుకి నడిచి, పొంచిచూస్తారు.)

శానయ్య—ఈ శ్రమకి ఓచుక్క వడితే గానికిట్టదు (అని నవ్వుమొహంతో, తల పంకిస్తూ, సీసాని ముద్దులు పెట్టుకుంటూ ఉంటాడు. "భడవా, వెధవవేషా లేస్తావ్, నాదగ్గిరా!" అంటూ సీసాని నవ్వుతూ కోప్పడతాడు)

చలమయ్య—వీడే!

చింతయ్య—మొదటే పీను తగిలాడు మనకి! నయమే!

చలమయ్య—ఇంకా దగ్గిరికి వెడదాం.

చింతయ్య—అదుగో వల్లచొక్కా, తెల్లపాగా! మూడు మూర్తులా వీడే.

(చింతయ్య వెళ్ళి సాష్టాంగపడతాడు. వాడు సీసాతస్కరిస్తాడేమో అని శానయ్య తన సీసా అవతలవేపున దాచు

గుంటాడు. ఆవేళకొచ్చి చలమయ్య సాష్టాంగపడతాడు. శానయ్య సీసా కోటులో దాచుకుంటాడు.)

చలమయ్య—మీ పేరు శానయ్యగారు కాదండీ?

శానయ్య—ఏమంటావ్ (అని లేస్తాడు.)

చలమయ్య—మీ పేరు శానయ్యగారేనా అని.

శానయ్య—(వాళ్ళ ముఖాలు పరకాయించి) అవనూ అవును, కానూ కాదు. అతనితో మీ కేంపనో దాన్నిబట్టి ఉంటుంది.

చలమయ్య—అతని! మేం గొప్ప ఉపకారం చెయ్యాలి.

శానయ్య—అల్లా అయితే, నేను శానయ్యని.

చలమయ్య—మిమ్మల్ని కలుసుకోడంవల్ల నేను సుదినం. మాకు కొంచెం సాయం కావలిసి వచ్చాం. మీ దగ్గిర కివస్తే పని జరుగుతుందని విన్నాం.

శానయ్య—ప్రస్తుతం నాది కత్తెల వ్యాపారం! స్వల్పం! కత్తెలతో సంబంధించిన ఏదేనా అయితే చూస్తాను.

చలమయ్య—శ్రమపడి కూర్చోండి.

చింతయ్య—సావకాశంగా దయచెయ్యండి.

శానయ్య—ఏమిటీళ్ళ మర్యాద! (కూర్చుంటాడు.)

చలమయ్య—మేం మీదగ్గిరికి రావడంలో ఆశ్చర్యం లేదు. జ్ఞానం దగ్గిరికి ప్రపంచం పరుగెడుతుంది. మీ అఖండప్రజ్ఞ గురించి మాకు తెలిసింది.

శానయ్య—ఏదేనా సరే, పేళ్ళు వెయ్యడంలో నాఅంత

ముండా నా [illegible]పేడండి. [illegible] ఎం[illegible]!

చలమయ్య—ఈమాట కాదండీ, బాబూ.

శా[illegible]య్య—నేను ఒళ్లు దాచుకోను, నేనుచేసినపని [illegible] నమ్ముతుంది

చలమయ్య—[illegible] [illegible]గారు [illegible]స్తా (అ[illegible]చితయ్య[illegible] చూస్తాడు)

శా[illegible]య్య—[illegible]గా నేను [illegible] [illegible]లు కిస్తాను.

చలమయ్య—[illegible] [illegible] అ[illegible]ండి.

శా[illegible]య్య—[illegible], నేను అ[illegible] [illegible] [illegible]..

చలమయ్య—మాకూ [illegible] [illegible] తెలుసు.

శా[illegible]య్య—[illegible] [illegible] తెలిస్తే [illegible]! [illegible] [illegible] [illegible].

చలమయ్య—[illegible] [illegible] [illegible]న్నారు.

శా[illegible]య్య—[illegible]సాలా? నేను [illegible]డీ [illegible]తో అమ్మనే అన్నాను.

చలమయ్య—విషయం తప్పించి మాట్లాడదాం.

శా[illegible]య్య—కావలిస్తే మరోచోట కొనుక్కోండి. ఎక్కడ చూసినా కర్రలేగా, ఇప్పుడు!

చలమయ్య—[illegible] ప్రభూ! ఆ ప్రసంగం చాలు.

శా[illegible]య్య—ఆఖరికి రోళ్లీ తక్కువయినా సరే, నా కట్టెలు నేను ఛస్తే అమ్మను (అం కోప్పడతాడు.)

చలమయ్య—వడిశారుగాని చెబుదురూ!

శానయ్య—అంతా ఇచ్చి తీరాలండీ. నాదేమీ దోపిడీ ధనం కాదు.

చలమయ్య—ఎందుకు గాని, అసలెంత కట్నం? [illegible] ఎంత ప్రజ్ఞ, ఎంత వైద్యం, ఎంత పని! అంతా మూర్ఖు చెప్తున్నారు.

శానయ్య—(శంకతో) పిడికి నుతి కేసు.

చలమయ్య—సరాసరి నాదికండి.

శానయ్య—ఏమిట్రా అదీ!

చింతయ్య—ఈ వంకా యింపు ఇక్కడ సాగదు. మాకు తెలిసింది సంగతి.

శానయ్య—నే నెవరనుకుంటున్నార్రా, పిచ్చి వాళ్ళల్లారా!

చలమయ్య—మీరు గొప్ప వైద్యశిరోమణులు!

శానయ్య—ఛీ, పొండి. నేను వెనకా వైద్యుణ్ణికాను, ఇప్పుడూ కాదు.

చలమయ్య—(పక్కవాడితో) అయ్యోగోడోయ్ ఏమిపైత్యకళ! (పైకి) సత్యం కప్పెట్టి డిబాబూ గ్రంథంచాలామట్టుకి వెళు తుంది.

శానయ్య—చాలామట్టుకి అంటే?

చలమయ్య—మాకే విచారంవేసేస్తు మంచేసిందాకా.

శానయ్య—మీ పన్ను మీరు చెయ్యండి బట్టు. నేను వైద్యుణ్ణికాను. నాకు వైద్యం అంటే తెలియదు.

చలమయ్య—(పక్కవాడితో)పిడికి ఓమోతాదు ఇవ్వాలి.

(పైకి) ఆఖరుసారి అడుగుతున్నాం. ఉన్నసంగతి అనెయ్యండి.

శానయ్య—అయ్యలారా, వెయ్యేల? నేను వైద్యుణ్ణి కాను.

చలమయ్య—కావా?

శానయ్య—కాను.

చింతయ్య—వైద్యుడివే కావా?

శానయ్య—కానయ్యా, మహాప్రభూ!

చలమయ్య—సరే, నీ రాతంతే.

(వాళ్ళిద్దరూ కర్రలుచ్చుకుని అతణ్ణి బాదుస్తారు.)

శానయ్య—అల్లాగుటే సరేరా, మీ ముహూర్తం మండా, ఆగండిరా! వైద్యుణ్ణే!

చలమయ్య—మాచేత ఎందుకింత దౌర్జన్యం చేయించడం?

శానయ్య—అయితే నేనూ, మీరిద్దరూ కూడా వెఱ్ఱి పిచుగులలా ఉన్నామేం? నేను వైద్యుణ్ణి అంటానేం.

చింతయ్య—మళ్ళీ మొదటికొచ్చావు? వైద్యుడివి కావు?

శానయ్య—వైద్యుణ్ణేమిటి మీ పిండాకూడు!

(వాళ్ళు మళ్ళీ బాత్తారు)

ఆగండి, బాబులారా ఆగండి. మీకోరిక ప్రకారం, నేను వైద్యుణ్ణి, అస్త్రవైద్యుణ్ణి, శస్త్రవైద్యుణ్ణి, ఇంకా కావలిస్తే భూతవైద్యుణ్ణి, మీచిత్తం! బుఱ్ఱచితక పొడుస్తుంటే ఎందుకైనా ఒప్పుకోవాలి.

చలమయ్య—తమరిప్పుడు ప్రజల్లో పడ్డందుకు ఆనంద మవుతోంది.

శాస్త్రయ్య—మీరు నన్ను క్షమించాలి.

చింతయ్య—మిమ్మల్ని మేం చావగొట్టినందుకు ఏమీ అనుకోకండి.

శాస్త్రయ్య—సరే గాని, నేను వైద్యుణ్ణే? సందేహం లేదంటారా?

చింతయ్య—నిజమేనండి.

శాస్త్రయ్య—నిజంగా?

చలమయ్య—ముమ్మాటికీ.

శాస్త్రయ్య—నాకే తెలియదే?

చలమయ్య—మీఅంత వైద్యుడు భూమిమీద లేడు. ఆకాశంలో మనుష్యులే లేరు.

శాస్త్రయ్య—ఆహాహా!

చింతయ్య—తమరు చెప్పన్ని రోగాలూ కుదిర్చారు!

శాస్త్రయ్య—(నవ్వుతూ) ఓస్ నాయిల్లు బంగారంగానూ!

చలమయ్య—ఈమధ్య ఒక ఆవిడ చచ్చిపోయిన ఆరు గంటలకి స్మశానానికి తీసుకెళ్తూంటే ఆవిడ పెదిమిమీద ఒక్క చుక్క వేసి లేవదీశారు.

శాస్త్రయ్య—(ముక్కుమీద వేలుతో) ఓరి నే చచ్చిపోనా!

చింతయ్య—పన్నెండేళ్ళ పిల్లవాడు గోపురం మీంచి పడి ఒళ్ళంతా పొడుం పొడుంకాగా, తైలంరాచి వాడి శరీరం అతికేశారు

శాస్త్రయ్య—ఓరి నన్ను పాతెయ్యా!

చలమయ్య—ఇక మాతో రండి. మీకు ముష్టిలేనంత ధనం మీకొస్తుంది.

శానయ్య—నాకు కావలసినంతానా?

చలమయ్య—ఓ.

శానయ్య—అల్లా అయితే నేను గొప్ప వైద్యుణ్ణే! (కొంచెం నిదానించి, చూపుడువేలు ఝాడించి టప్పున పట్టుకుని) ఇంతా లోగడ మరిచాను. ఇప్పటికిప్పుడు స్వర్గానికి వస్తాలే. ఏంజెయ్యాలి ఇప్పుడు? ఎక్కడికని వెళ్లాలి?

చలమయ్య—మాతో వస్తేసరి, మేమే లాక్కెడతాం. ఓ అమ్మాయికి మాటపోయింది. ఆపిణ్ణి చూడాలి.

శానయ్య—నాకర్థం కాలా, నాకా గొడవ తెలియదే!

చలమయ్య—(పక్కవాడితో) వీడికి కాస్త చమత్కరిస్తూండడం ఇష్టం (పైకి) రండిస్వామీ!

శానయ్య—వైద్యుడిముస్తాబు లేందే?

చలమయ్య—మేం ఇస్తాం నడవండి!

(అంతా కుడివేపుకి నిష్క్రమిస్తారు. శానయ్య దర్జాగా, పెద్దపెద్ద అంగలతో, చేతులు ఊగిస్తూ, నిదానంగా ముందు నడుస్తాడు)

3వ రంగం

(జాలయ్య ఇల్లు. జాలయ్య ఇటూ అటూ తిరుగుతూ ఉంటాడు. కుడివేపునించి చలమయ్య చింతయ్యలు ఘాటుడుగా వస్తారు)

చలమయ్య—అయ్యా, సిద్ధంగా ఉండండి, డాక్టరుగారు వస్తున్నారు. భూమిమీద అంతగొప్పవాడు లేడు.

చింతయ్య—ఏమం డాక్టర్లు ఇక బల్లలు తీసెయ్యాలండీ. ఇతడు చప్పిన వాళ్ళనే పంపిస్తాడు.

చలమయ్య—మరేనండి, కాకపోతే, ఇతగానికి కొద్దిగా వైద్యశాస్త్రం వచ్చు.

చింతయ్య—అవునా? టీనూ, పైగా, ఆయన అప్పుడప్పుడు చిన్న చిన్న చమత్కారాలు చూపిస్తారు. అవి చూపించి నప్పుడు ఆయన తలకాయలో ఏదో సీల కాస్త వదులైందా అనిపిస్తుంది.

చలమయ్య—అవి పైమాటలుగాని, పునాది కట్టుదిట్టం ఆయనకి విశేషంగా ఉందండి అయ్యో, వచ్చారు.

(శానయ్య కులీవేషంతో చివిగా వస్తాడు)

చలమయ్య—రండి, ఇదే జాలయ్యగారి గృహం. వీరిదే. వీరమ్మాయికే సుస్తీ!

జాలయ్య—రండి, రండి, చాలా ఇబ్బందిలో ఉన్నాం.

శానయ్య—మాకు తెలుసును. మనము లోగడ అనేక వైద్యాలు చేయిస్తుకూడా నాకు...

జాలయ్య—చిత్తం. తమరు నాతో నేనా మాట్లాడు తూంటా?

శానయ్య—అవును.

జాలయ్య—నేను వైద్యుణ్ణికాను.

శానయ్య—మీరు వైద్యులు కారూ?

జాలయ్య—ఒట్టండీ, కాను.

శానయ్య—నిజంగా?

జాలయ్య—నిజంగా నే.

[శానయ్య, విభ్రమచెంది జాలయ్యను చూడసాగుతాడు]

జాలయ్య—ఏం ముఖం తగలెయ్యా! ఇల్లాకొడ తాడేం?

శానయ్య—ఇప్పుడు వైద్యుడివేనా? ఒప్పుకో వయ్యా, స్వామీ! నాకుమాత్రం అంతకంటె ఎక్కువ పట్టా ఏమి పడిసింది?

జాలయ్య—చలమయ్యగారో) ఎక్కడో గజ్జాకోరు ఘటాన్ని కొట్టుకొచ్చారురా?

చలమయ్య—వారికి కొద్దిగా వైద్యంలో ఉన్న సంగతి తమతో ఇప్పుడే మనవిచేశాను.

జాలయ్య—నాకు తిక్కరేసు గొచ్చిందంటే పరిగెట్టాలి, వీడూ వీడి వైద్యమూను.

చింతయ్య—కొట్టాలికండి. వారు ఈ రీతిగానే చమత్కరిస్తూంటారు.

జాలయ్య—ఏదా చమత్కారం? వీడి మొదలా ఉం.

శానయ్య—అయ్యా నేను తమ యెడల మరీ చనువు చూపినందుకు క్షమాపణ వేడుకుంటున్నాను.

జాలయ్య—చిత్తం తమ విధేయుణ్ణి.

శానయ్య—నాకు చాలా విచారం వేస్తోంది...

జాలయ్య—ఫర్వాలేదు లెండి.

శానయ్య—ఎందుకంటే ! తమర్ని చావగొట్టిన గొంతు నాకు ఇచ్చినందుకు.

జాలయ్య—ప్రాణాపాయం లేదు. దానికేంగాని, మా అమ్మాయికి సుస్తీగా ఉంది.

శా—మీ అమ్మాయికి సుస్తీగా ఉన్నందుకు నేనెంతో ఆనందిస్తున్నాను. ఏమంటే ఆమెను నేను సేవించడానికి వీలు దొరికింది గదా అని. ప్రతిరాణే మీ యింటిల్లపాటికీ కూడా చాలా సుస్తీగా ఉండి ఉంటే నేను మరీసేవ చెయ్యవచ్చు గదా అని మరీఆనందించేవాణ్ణి.

జాలయ్య—ఇంత గౌరవానికి నేను అనర్హుణ్ణి.

శానయ్య—అయితే మీ అమ్మాయి పేరు ?

జాలయ్య—లలిత.

శానయ్య—పిలవండి

(జాలయ్య ఎడమ వేపుకు వెళ్ళిపోతాడు. వచ్చి సంజ్ఞ చేస్తాడు. వెనకాతే లలిత వస్తుంది.)

శానయ్య—ఈవిడకేనా, మూగ ?

జాలయ్య—మరేనండి. పిల్లగనక పోతే, నేను ఎందులోనేనా పడాలి. ఏక పుత్రిక

శానయ్య—అబ్బే, పోతేఎల్లా ? పోవడానికి వీలేదీ ? వైద్యుణ్ణొచ్చి మందివ్వందే పోకూడదే మరీ!

జాలయ్య—కుర్చీలు తేండిరా, చూస్తారేం ? తెచ్చివేసి

నవ్వండి

(మూడు కుర్చీలు వేసి వాళ్లు వెడతారు.)

శానయ్య—(జాలయ్యకి లలితకి నవ్వు నేర్పుతూ) నాకీ హాస్యరసం లేదు. ముగ్గురూ సరదాగా ఉండే ఈ సమయంలో ఆనందం బాగానే చెప్పుకుందాం!

లలిత—(నవ్వుతుంది)

శానయ్య—నీకు నిన్నటిదాకా మర్యాదగా వినబడలేదే! మాటాడ్డానికి వీలుండదని నాకు వైద్యుడు చెప్పాడు. నవ్వు వచ్చిన మాటల్లో చెముడు ఉండదని నా మతం.

జాలయ్య—ఏమైతేనేం, మొట్టమొదటి పిల్లవాడికి నవ్వు తెప్పించారు.

శానయ్య—ముందు చెప్పండి. వైద్యుడు చేసిన నవ్వించడం కంటే సుఖచికిత్స లేదు. (లలితతో) నవ్వలేమిటమ్మా? అనలేమిటి? నీకు కలిగే బాధయొక్క స్వభావం ఏమిటి?

లలిత—(చేతులెత్తి, గొంతు పెంచి, వేళ్లతో సైగచేస్తూ కనుబొమ ఆడిస్తూ) హా, హీ, హు, హో, యుం

శానయ్య—ఏమిటి నువ్వనేది?

లలిత—హా, హీ, హూ, హో, యుం

శానయ్య—అంటే!

లలిత—హా, హీ, యు, యుం

శానయ్య—(ఆమెన్ని అనుకరిస్తూ) "హా, హీ, యుం యుం" అనా! పైశాచికభాష వచ్చిన ముండావాణ్ణే నాకే తెలియడం లేదు, ఏమిటమ్మా ఈ భాషా?

జాలయ్య—ఇదేనండీ పిల్లకొచ్చిన రోగం. ఇది అమాంతంగా మూగదై ఊరుకుంది. కారణం తెలియగా కొచ్చింది. అంతచేత చెయ్యాల్సిన పెళ్ళి కూడా ఆగి పోయింది.

శాసయ్య—ఎంచేత ?

జాలయ్య—ఏం చెప్పమూ? కర్మసూత్రం. ఇది ఒట్టి కామాలం. వాడికి సెటు బాగులేదు, మన్సుకీ నిలవలేదు, చిన్నప్పట్నుంచి కుదురు లేదు. అది మానేశాను. మానేసి ఇంకో గొప్పవాళ్ళ సరసాలుగాడి సంబంధం రైటు చేశాను. ఆ పిదప ఈ మూగది నాకొద్దని కూచున్నాడు.

శాసయ్య—అసలంత ఎవడు, పుణ్యం పూర్తిగా కావడానికి కోరుకుంటాడు! మా ఆవిడికి ఈ రోగం వస్తే తిరిపోదును. అనేక గారి జరిగితే యోగం తిరిగినా మా ఆవిడికి మందెయ్యక పోయి ఉంటేను.

జాలయ్య—మీరు ఇది ఎల్లాగైనా కుదర్చాలి.

శాసయ్య—(చప్పరించి, చిటికవేసి) అట్లాగా పడకండి అయితే ఈ అమ్మాయికి చాలా ఇదిగా ఉంటుందా ఏమిటి ఈ రోగంవల్ల ?

జాలయ్య—మోనండి.

శాసయ్య—ఉండాలి, ఉంటే మరీ మంచిదీ. ఈ పిల్ల విస్తారం నెప్పిగా పడుతూంటుందా ?

జాలయ్య—విస్తారమేనండి.

శానయ్య—అదీ మంచి లక్షణమే (లలిత కేసి తిరిగి) ఏదమ్మా చెయ్యి! (చెయ్యి చూసి కనుబొమ్మలు ఎగరేసి, తల పంకించి, మూలిగి) అల్లా చెప్పు! ఇదిగో నాడిలో స్పష్టంగా ఉంది, ఈ పిల్ల మూగదీ! మూగనాడి టక్, టక్ మని కొట్టుకుంటూంటేనే!

జాలయ్య—మరేనండి. అదేనండి దీనిబాధ. మీరు చూస్తూనే కనిపెట్టారు.

శానయ్య—ఏమనుకుంటున్నారు మరి తమాషా! మా వంటి గొప్ప వైద్యులం చూస్తూనే పోలుస్తాం. మరో చవట డాక్టరైతే లేనిపోని రోగాలన్నీ లక్షచెప్పి, ఉన్నవన్నీ వచ్చి వంట్లో చిక్కడ్డాయంటారు. మేం ఆలోచించి సంగ్రహంగా అనేదేమిటా అంటే, ఈ పిల్ల మూగది!

జాలయ్య—ఆ మాట నిజమే గాని, అయ్యా నాకు తెలియక అడుగుతున్నాను! మూగతనం ఎందుచేత వస్తుందంటారు!

శానయ్య—అశ్చే, అందులో ఏముందీ! మాటలు పోవడం వల్లే!

జాలయ్య—అంతే అంటారా! అయితే ఈ మాటలు పోవడానికి కారణం ఏమిటంటారు?

శానయ్య—ఈ విషయంలో మా వైద్య గ్రంథ కర్తల అభిప్రాయం ఏమిటంటే, నాలికయొక్క చలనానికి ఏదో అడ్డు కలగడంవల్లనే అని.

జాలయ్య—నాలికయొక్క చలనానికి అడ్డు ఎందువల్ల

కలగుతుందీ?

జ్ఞానయ్య—కాళిదాసు ఏమన్నాడంటే దీన్ని గురించీ! (ఆగి సకిలించి) అద్భుతంగా బోలెడన్నాడు.

జాలయ్య—కావును

జ్ఞానయ్య—అబ్బో! వాడెక్కడండీ! జగత్తుకి సరిపడ్డ బుర్ర.

జాలయ్య—నిశ్చయంగా.

జ్ఞానయ్య—ఇంతా అంతా కాదు. అఖండుడు. సరే మన విషయంలోకి వత్తాం. నాలికయొక్క చలనానికి ఎందుకు అడ్డు తగుల్తుందీ అంటే, సకల రోగ కారణ ప్రదేశ...అల్లా చూస్తారేం? మీకు సంస్కృతం వచ్చునా?

జాలయ్య—ఒక్క ముక్క రాదండీ

జ్ఞానయ్య—(అమాంతంగా లేచి) సంస్కృతమే రాదా?

జాలయ్య—రాదు నాయనా.

జ్ఞానయ్య—(కుదుటపడి) సకలరోగ కారణ ప్రదేశ జనిత......కారణం జాగ్రత్తగా వినండి.

జాలయ్య—చిత్తం.

జ్ఞానయ్య—వాయు "వాయు" అంటే మా వైద్యంలో తెలుసునా? "దుర్గంధ భూయిష్ఠవాయు" అన్న మాట. సకల......దుర్గంధ భూయిష్ఠవాయు నిశ్వాసతుంధిల విష రసంబులచే......

జాలయ్య—సంస్కృతం రాకపోవడం ఎంత ప్రాలుబ్ధంఅండీ!

శానయ్య—సదరు వాయువులు ఎడమవైపున నున్న
హైపోగ్లోశము మీదుగా, కుడివైపున ఉండే గుండెకాయను
దాటిపోవును. ఆ సంయోగములచే ఏర్పడు ఒకానొక తెగులునే !!!
నాలుకయొక్క చలనము అడ్డును. !!! ఇదీ కారణం!
తెలిసిందా ?

జాలయ్య—ఇంతకంటె ఎవరు చెప్పగలరు కాని, గుండెకాయ
కుడివేపనీ, హైపోగ్లోశం ఎడమ అని తమరు సెలవిచ్చింది నాకం
బోధపడలేదు. మీరు ఓ చోటుని ఓ చోటుకి మార్పించారు.

శానయ్య—మీరు చెప్పేది పుస్తక వైద్యం. మాది
పరవైద్యం. మేం అంతా మార్చేస్తాం. కావలిస్తే దాఖలా
చూపిస్తాం

జాలయ్య—నేను ఎరగనండి, క్షమించాలి.

శానయ్య—పోనీ అల్లాగే క్షమించాను. ఈ సంగతులు
మీకు సుళ్లే ఎల్లా తెలుస్తాయి పాపం మీకు!

జాలయ్య—అయితే దీనికి ఏంచెయ్యాలి?

శానయ్య—మందుమాటా?

జాలయ్య—నా అభిప్రాయం ఏమిటంటే వెళ్ళి ముసుగు
పెట్టుకుని పడుకోమనండి. ఇక పథ్యం—రొట్టె బ్రాందిలో
నానేసి ఇవ్వండి.

జాలయ్య—అదెందుకూ!

శానయ్య—ఎందుకంటే, వాటి సమ్మేళనంలో వాక్కు
జారీ అవశ్యకమగుచుండును.

జాలయ్య—నిజమేనండోయ్! ఎవర్రా! చలమయ్యా! కొట్టి నానెయ్యించు.

శానయ్య—చిత్తం. సాయంత్రం మళ్ళీవచ్చి చూస్తానండి.

జాలయ్య—వస్తున్నా. ఒక్కక్షణం ఉండండి. (అని పిల్లకి సంజ్ఞచేసి లోపలికి తీసికెళ్ళి వస్తాడు.)

శానయ్య—ఇక నాకు సెలవండి.

జాలయ్య—ఉండండి మరి.

శానయ్య—ఎందుకండోయ్?

జాలయ్య—ఏదో ఒక్కతాంబూలం తీజా.

శానయ్య—(చెయిపట్టుతూనే) పుచ్చుకోడం నాకు ఎల్లానో ఉంటుంది.

జాలయ్య—అహాఁ

శానయ్య—వద్దండి!

జాలయ్య—ఉఁహూఁ, చెప్తాం వినూ!

శానయ్య—ఛఛా!

జాలయ్య—ఒతిమాలుతున్నాం, ఏమిటండి!

శానయ్య—ఊరికే అంటున్నారు.

జాలయ్య—ఇదిగోనండీ? ఊరికే ఏమిటీ?

శానయ్య—ఏమోనండీ.

జాలయ్య—అహాఁ

శానయ్య—నాకు డబ్బు కాపీర్ణం లేదండి.

జాలయ్య—నాకు తెలియదూ! పదునుదూ!

శానయ్య—(పుచ్చుకుని) ఇందులో దొంగనోట్లూ ఏవీ లేకుండా అన్నీ మారేవేనా, వెనక వేపున సంతకం చేసి ఇవ్వండి.

జాలయ్య—ఎంతమాటా! (అని ఎడమ వేపుకి వెళ్ళిపోతాడు)

శానయ్య—ఇందులో బాగానే కిట్టేటట్టుంది. అయితే ఒకటీ, ఒక వేళగనక మనం...ఏది...

(కుడి వేపునించి కాశీ వస్తాడు)

కాశీ—అయ్యా, తమ దర్శనం కోసం నిరీక్షిస్తున్నాను. తమరు నాకు కొంతసాయం కటాక్షించాలి.

శానయ్య—(దగ్గిరికి రమ్మని సంజ్ఞచేసి నాడిచూసి) నీ నాడి శాస్త్రిగా పాడుగా ఉంది.

కాశీ—నా కేమీ సుస్తీగా లేదే? అందుకు కాదు నేవచ్చింది.

శానయ్య—నీకు సుస్తీగా లేకపోతే, ఆమాట నాతో ముందే చెప్పి తగులడకపోయావ్, దెయ్యాంలాగ?

కాశీ—మీకోపం తోడండి. సుస్తీలేదు. ఇంకో పనిమీద వచ్చాను. నాపేరు కాశీ అంటారు. ఇప్పుడు మీరు చూసొచ్చిన లలితమీద నాకు మోహం. ముసిలాడికి గుండెల్లేపండి. నేనువాళ్ళ మ్మాయిని చూడకుండా కట్టుదిట్టంచేశాడు. ఓపన్నాగంలో గనక మీరు నాకు ఆసరాయిస్తే నాకు సౌఖ్యం ఒళ్లో పడుతుంది.

శానయ్య—(కోపం నటిస్తూ) నీ మోహవ్యవహారాల్లో దింపి నాడాక్టరుహోదా తగలేసుగోనా? ఛీ!

కాశీ—బాబూ, గోల చెయ్యకండి. (అని దిక్కులు చూస్తాడు.)

శానయ్య—నేను గోల చేస్తానయ్యా! ఏం జేస్తావ్, అతి గడుసు వేషాలూ నువ్వూనూ!

కాశీ—కొంచెం శాంతించండి!

శానయ్య—బుద్ధిలేకుండా బయలుదేరి...

కాశీ—నీకు దణ్ణమయ్యా!

శానయ్య—అడిగిన ఆటల్లా పీడిదగ్గిర సాగుతుందనుకున్నావు గాని సుహా!

కాశీ—(డబ్బుసంచీ తీస్తాను) అయ్యా!

శానయ్య—యథాశక్తి నీకు సాయం చెయ్యమనా నువ్వనేది? అల్లా అర్థమయేట్టు చెప్పరాదూ? (డబ్బుపుచ్చుకుని) నీమాట కాదు నేనంటా, నీకేం నిక్షేపరాయుడివి. నీకు చేసిన సాయమే సాయంకాని, ఈప్రపంచంలో జనంమీద వట్టిపుణ్యానికి అపోహాలుపడే డబకు-

రాయుళ్లు చాలా ఉన్నారు. నేఇందాకన్నించీ కోప్పడ్డది వాళ్లని కాని నిన్ను కాదు.

కాశీ—నేనింత చొరవ మీా దగ్గిర చూపించినందుకు క్షమించాలి.

శానయ్య—దానికేం గాని ఏమిటి సంగతి?

కాశీ—ఏమీా లేదు. ఆపిల్ల ఉందే లలిత! ఆ అమ్మాయికి మూగా లేదు, వల్లకామా లేదు. తనకు నచ్చని పెళ్లి చేస్తారేమో అని గమ్మత్తు చేస్తోంది. మనం ఇద్దరం ఓచోటుంటే ఎవరేనా చూసి అనుమానపడతారు. వెడుతూ చెబుతాను

రండి, మీరు నాకు చెయ్యవలసిన ఉపకారం!

శానయ్య—అల్లాగే, నీ మోహచక్రంలోకి నన్ను లాగే శావు. నా వైద్యం ఈమాటు ప్రాప్తిగా ప్రయోగిస్తాను. ఆ అమ్మాయి నీకు అయిపోవాలి. లేకపోతే ఆ అమ్మాయి పనైనా అయిపోవాలి. సరేనా.

(ఇద్దరూ కుడివేపుకి నడతారు)

రంగం-4.

(ఎడమవేపునుంచి జాలయ్య వస్తాడు.)

జాలయ్య—ఆ వైద్యుడిమీద తుపాకీ అంటించా పోయాను. రోగం మాదొస్తే ముదిరింది. ఇప్పుడనిపిస్తానంటా. నిమ్మళంగా రా! నన వేశేవే అంటే వినవాయిది!

(అని వెనక్కి తిరుగుతాడు. లలిత వచ్చి ఒక అంగవేసి కింద పడిపోతుంది. సభవారికేసి తలకాయ పడేటట్టు పడాలి)

జాలయ్య—నే చెప్పలా? వద్దంటే కాస్త నా గిన్యాత ఉంచాలా? ఇప్పుడు ఏ గోతులో దిగను?

[కుడివేపునించి శానయ్య, కాశీ (కంపౌండరు వేషంలో) వస్తారు.]

జాలయ్య—మీకోసమే నేను ఇదవుతూంటా!

శానయ్య—నేను తోటలో అనుకుంటున్నాను లెండి...అమ్మాయి ఎల్లా ఉన్నట్టు?

జాలయ్య—మీ మందులో అసలు చెడి మరీ పాడుగా ఉంది.

శానయ్య—ఇంకేం! బాగుపడబోయేటప్పుడు స్థితి అల్లానే ఉంటుంది.

జాలయ్య—కాని ఈలోపల అంతా చల్లారేట్టుంది.

శానయ్య—ఫర్వాలేదు. నాదగ్గర సర్వాన్నీ జయించే కుప్పెలున్నాయి. ఈ అమ్మాయి మృత్యుముఖాన్ని ఎప్పుడు పడుతుందా, నేను నా అపూర్వౌషధాలు ఎప్పుడు వాడదామా అని చూస్తున్నాను.

జాలయ్య—(కాశీకేసి చూసి) ఈయన కేంపని ?

శానయ్య—వీరు నాదగ్గర కంపౌండరు.

జాలయ్య—ఏమిటీ ?

శానయ్య—నా దగ్గిరా...

జాలయ్య—ఊఁ

శానయ్య—మందులు తయారుచేసి యిచ్చే కంపౌండరు !

జాలయ్య—అదా. కంపౌండరా ?

శానయ్య—సరే, మీ అమ్మాయిని గురించే తనిఖీను చేశాను.

సరేగాని, కంపౌండరుగారు, మీరు వెళ్ళి ఆ అమ్మాయి నాడి చూడండి. స్థితిగతులు గురించి నేను తరవాత మిమ్మల్ని అడిగినప్పుడు చెబుదురుగాని !

(కాశీ లలిత దగ్గిరికి వెడతాడు. పక్కని మోకరిస్తాడు. శానయ్య జాలయ్యని కుడిపక్కకి తీసికెళ్ళి, ఆపక్కకే అతని చేత మొహం పెట్టించి, తను ఎడమకి తిరిగి ఉంటాడు. జాలయ్య వెనక్కి తిరిగి చూడడానికి యత్నించినప్పుడు, చెయ్యి అడ్డెట్టి

అతడు మెడ తిప్పడానికి వీలులేకుండా చేస్తాడు. ఈరీతిగా మాట్లాడుతాడు)

శా—అమ్మాయ్, వైద్యప్రపంచంలో "మొగాళ్ళకి రోగం కుదర్చడంకంటె ఆడాళ్ళకి రోగం కుదర్చడం తేలికేనా?" అనే ప్రశ్న చిరకాలంగా ఉంది. ఈవిషయం జాగ్రత్తగా వినండి, కొంతమంది అవునన్నారు, కొందరు కాదన్నారు. నేను మాత్రం అవునూ, కాదూ రెండూ కూడా అన్నాను.

జాలయ్య—అంటే.

శాస్త్రి—స్త్రీలసమస్య— సహజస్వభావంలో ఉండే తారతమ్య [illegible] గుణ [illegible] వారి [illegible] [illegible] స్తుంది. అంటే అభిప్రాయాల్లో భేదాలు...

లలిత—(కాఫీతో) [illegible] మామయ్య [illegible] [illegible].

జాలయ్య—హా! అమ్మాయి మాట్లాడిందే! [illegible] తిక్కలమంటా! మందేతనొప్పులో! [illegible] పడిపోయాను! ఈ అమ్మాయి నిశ్శబ్దం పోగొట్టడానికి మీకు ఎంత బుర్ర పట్టిందండీ, ఎల్లా నేను బుర్ర [illegible] ఆడడం?

శాస్త్రి—(కోర్టు తీసి తిరుగుతూ, ఇటూ అటూ పచార్లుచేస్తూ) అమ్మా, నిజంగా, ఈరోగం గురించి మాట్లాడితే తిప్పలు వస్తాయండీ!

లలిత—అవును నాన్నా, మాటవచ్చింది. అందుకనే చెబుతున్నాను. నాకు కాఫీ తప్ప మరేమీ వద్దు. ఆ వంటవాడు గారు అసలు వద్దూ!

జాలయ్య—మరి?

లలిత—నేను నిశ్చయించుకుంటే అంతే. తిరుగులేదు.

జాలయ్య—ఏమిటీ!

లలిత—నా ప్రమాణములు నవ్వులక చెప్పు అవన్నీ వ్యర్థం.

జాలయ్య—ఏం చేశ?

లలిత—వారు వచ్చినప్పుడు నేను కట్టుకోవాలని తండ్రి చెబితే సరేనా! ఆనాటితో సంబంధం వదిలింది! నీ ప్రయత్నం కల్లవాడు. నిర్బంధానికి నా మనస్సు లొంగదు.

జాలయ్య—చూదాం!

లలిత—ఇక నేనే సన్యసిస్తాను.

జాలయ్య—అయితే!

లలిత—(ఖడ్గం కేక వేస్తూ) అయితే లేదా, గియితే లేదు, లాభం లేదు. నా కర్మ. ఖండన. నా ఇష్టం! అంతే.

జాలయ్య—ఆఁ, ఆఁ, ఏమిటా వాగ్ధోరణి! కొట్టుకుపోయేట్టున్నాం మీ అంతా! (శాస్త్రులయ్యతో) మహానుభావా, దీన్ని మళ్ళీ మనకి మార్గదాని, చేసేస్తురూ!

శాస్త్రులయ్య—అది నా శక్యం కాదు కాని ఏమాట కొట్టిపారేయకుండా గనక, మీకు చెముకు రావడానికి మంచి మందు ఇవ్వగలను.

జాలయ్య—సంతోషించాం. (లలితతో) నీకు తెలుసునా, సాయంత్రమే నిన్ను,

లలిత—ఊఁ, నీమాటలవల్ల నేను తిరగను!

జాలయ్య—ఈసాయంత్రమే, నిన్ను వరహాలుకిచ్చి ముడెట్టేది (వెళ్ళబోతాడు)

లలిత—ఆ. ఆ తరంగాలు వింగ్రాహే మృత్యువుని పెళ్ళాడతా.

శానయ్య—ఆగండి. వెళ్ళిపోకండి. ఈవ్యాపారంలో కూడా మాకు తరుణం ఇవ్వాలి, ఈరోగమూ నాకు తెలుసు, అందుకు మందూ ఉంది.

జాలయ్య—అయితే మీరు మానసికరోగాలు కూడా లాగేస్తారా ఏమిటి?

శానయ్య—ఒక్కదెబ్బని. అన్నింటికీ ఉన్నాయి నాదగ్గిర మందులు. ఈ రోగానికి మందెయ్యడం మాకేమూకాదు మా కంపౌండరే.

(కాశీతో) మాటయ్యా! ఈ అమ్మాయికి కాశీ మీద ప్రేమ. తండ్రిగారికి ఆ సంగతి పడదు. రసాలు ఇక తీవ్రం అవుతాయి. కాలయాపన పనికిరాదు నాకు ఒకటే మందు తోస్తోంది ఒక అవున్సు పలాయన ద్రావకం మోతాదులో, కాస్తంత కళ్యాణమాత్ర కూడా మిళావుచెయ్యి. ఆ మోతాదు పుచ్చుకోడానికి ఆ అమ్మాయి పేచీపెడుతుంది. ఈ విషయంలో ప్రవీణుడివేగా! అందుచేత ఆ అమ్మాయిచేత ఎల్లానో ఒప్పించి పనిజరిగేటట్టు చేసుకునే పూచీ నీది. వెళ్ళు

(ఎడమవేపుకి కాశీవెడతాడు. వెనకాలే లలిత
వెళ్ళిపోతుంది)

జాలయ్య—మీరేవో మందులు చెప్పారు, ఏం మందులవి? నేను పుట్టిన తరువాత అవి విన్నే లేదే?

శానయ్య—అవి మరి అర్జెంటు వ్యాపారాల్లో వాడే బాపతులెండి.

జాలయ్య—ఇ దాకన్ని చీ, సాహసంగా మా అమ్మాయి పెంకితనం ?

శానయ్య—ఆడపిల్లలు అప్పుడప్పుడు మా చెడ్డ పెంకిగానే ఉంటారు.

జాలయ్య—అది ఆ కాస్త అంటే ఎంత ఇదవుతుందో మీకేం తెలుసు !

శానయ్య—యువకుల రక్తంలో ఉండే ఉత్సాహంవల్ల అల్లాంటివి పుడతాయిలెండి!

జాలయ్య—ఈ ఉద్రేకం నేను పసికట్టడం తోటే, పిల్లని ఓ గదిలో పెట్టి తాళం వేశాను.

శానయ్య—మీరు తెలివిగలవారు గనక !

జాలయ్య—మరి వాళ్ళకి ఉత్తరప్రత్యుత్తరాలు జరక్కుండా బందుచేశాను.

శానయ్య—అల్లానే చెయ్యాలి.

జాలయ్య—ఒర్చి ఓరు చూసుకోనిసే ప్రమాదం జరిగి పోయేదేనా ?

శానయ్య—సందేహం ఏమిటి ?

జాలయ్య—మీరెరగరుగాని, అది వాడితో లేచి పోవడానికి కూడా తగిందిమాత్రం అవును

శానయ్య—మీరు ఒహాయసూక్ష్మబుద్ధితో వర్తించారు.

జాలయ్య—వాంతో ఎల్లానే నా మాట్లాడాలని వాడి ఏడుపులు. అదీ నాకు తెలిసింది.

శానయ్య—అల్లాగా ? అసాధ్యుడే సండోగ్ ! వీడోవ్ ?

జాలయ్య—కాని ఎలాగు నెగ్గుతాడన ?

శానయ్య—పెట్టిమాలు ? మిమ్మల్నే ! (చింతయ్య ఎడమ వేపునుంచి పరుగుపరుగున వస్తాడు).

చింతయ్య—బాబూ, కొంప తప్పింది. లలితమ్మగారు ఆ కాశీగారింట్లో లేచిపోయారుట, ఆ వచ్చిన కంపౌండరేట కాశీగారు ! ఈ శాస్త్రవైద్యుడుగా ఈ చికిత్స యావత్తూ చేశారు ఇక్కడ జేరి.

జాలయ్య—హాం ! పీడే ! ఇల్లా దగా చేస్తావుట్రా, నీవైద్యం తగలెయ్యా ! పిలు ! పిలు ! పోలీసువార్ని పిలు. ఓరిలుచ్ఛా ! నీకు శైదె యిస్తానుండు !

చింతయ్య—ఏమయ్యోయ్ ! కదిల్తే బాగా జరగదు నీకూ నాకూ జాగర్త.

శానయ్య—ఏం చేస్తాన్ ?

జాలయ్య—నీ యమ్మయ్ ! పోలీసుకోర్టుకి నెట్టిస్తాను, డొక్క చీరి ఎంకేసుకుంటాను. కొవ్వుతీయిస్తాను.

శానయ్య—తీసిగెళ్లడం ఎందుకూ ! పోనీ మీరే చావగొట్టండయ్యా.

(కుడివేపునుంచి కాశీ వస్తాడు, వెనక లలిత వస్తుంది.)

మేం లేచిపోయి పెళ్లి చేసుగోవాలనుకున్నాం. కాని, లేచిపోవలసిన అవసరంలేకుండా మరో ఘరానా మార్గమే దొరికింది. మీ అమ్మాయిని మీరే నాకు ఇవ్వాడి. సంగతి ఏమిటంటే, మా పిం తండ్రి పోయాడుట, ఆస్తి యావత్తూ నాకు కలిసింది. ఇదిగో ఉత్తరం.

జాలయ్య—అల్లా చెప్పు ! నేను ముదర్నించీ అప్పుడప్పుడు నిన్నుగురించికూడా ఆలోచిస్తూనే ఉండేవాణ్ణిసుమీ ! చెప్పద్దూ! సరే, లలితని ఇప్పుడు నీకివ్వడం తప్పనిసరి ! డాక్టరుగారూ, ఆట్టే ఇక బెదరకండి !

శానయ్య—చిత్తం. మీకూతురు పెళ్లి మీ ఇష్టప్రకారం కుదరబట్టి నాకు దెబ్బలపెళ్లి తప్పింది. చింతా కంత దూసుకుపోయింది గాని నా వైద్యానికి ఒలేమందుకుదేది.

(చింతయ్యతో) అయితే సరేగాని, నేను వైద్యుణ్ణని ఎవరయ్యా మీతో చెబుతా ?

చింతయ్య—ఒక ఆడమనిషి. తరవాత, మా చలమయ్య వెళ్లి కనుక్కుంటే తెలిసింది, నీ భార్యట !

శానయ్య—నిజమే ? (అని వెళ్ల బోతాడు)

జాలయ్య—సరేలే ! పెళ్లిభోజనం కాసిచ్చుగుని మరీ వెళుదుగాని !

శానయ్య—తప్పనిసరిగా ! కాని, ఇంట్లో కాలెట్టగానే మా ఆవిడికి దెబ్బలు తప్పనిసరి !... (తెర)...



వద్దంటే పెళ్లి



వద్దంటే పెళ్ళి

["మోలియర్" చేత రచింపబడినటువంటి ఒక ప్రహసనానికి ఇది అనుసరణం, చాలమట్టుకు అనువాదం. ఈ ప్రహసనం 23-8-31 తారీఖున, ఆర్ట్సుకాలేజీలో, బ్రహ్మశ్రీ పింగళి లక్ష్మీకాంతంగారి అధ్యక్షతక్రింద జరిగిన సమావేశ సందర్భంలో మొదటసారి ప్రదర్శింపబడింది.]

పాత్రలు.

1. శానయ్య—ధనికుడైన ముసలిపెళ్లికొడుకు
2. సరయ్య—శానయ్యకి స్నేహితుడు
3. శిఖామణి—వేదాంతి
4. శాంత— పెళ్లికూతురు
5. చంద్రుడు—శాంతకి ప్రియుడు
6. రాజాలు—శాంత తండ్రి

పాత్రధారులు.

1. శానయ్య—ముగ్గిరాల సత్యనారాయణరావు
2. సరయ్య—పుచ్చా పూర్ణానందం
3. శిఖామణి—సోమంచి ఎగ్గన్న శాస్త్రి
4. శాంత—ఐ. భావనాచార్యులు
5. చంద్రుడు—టి. వి. చలపతిరావు
6. రాజాలు—ఉలిమిరి సోమేశ్వరరావు

రంగం-1

[శానయ్య ఇంట్లో వీధిహాలు. కొన్ని కుర్చీలు ఉంటాయి శానయ్య కుర్చీమీంచి లేచి, కుడివేపుకి తిరిగి]

శానయ్య—తలుపేసుకోండి, ఇక్కడున్నట్టు వస్తాను. ఇల్లు పదిలం. ఇంతలో అపసవ్యాలు ఎమీ జరగనియ్యవద్దు. డబ్బు కిచాటు రోజులు నాదగ్గిర బాకీ వసూలుచేసుగోడానికని చెబుతూ కొందరు నాకోసం రావచ్చు. వాళ్ళతోటి, నేను ఊళ్ళో లేనని, ఎక్కడికెళ్ళానో ఎప్పుడొస్తానో తెలియదనీ, చెప్పండి. మరికొందరు సొమ్ము ప్పుగుని నా బాకీలు వసూళ్ళు ఇవ్వడానికొస్తారు. వాళ్ళతోటిమాత్రం నేను సరయ్య ఇంట్లో ఉంటానని చెప్పండి.(అని, కుడివేపుకి నిష్క్రమించబోయేసరికి, సరయ్య వస్తాడు.)

సరయ్య—డబ్బు విషయం తెలివి తేటలంటే, ఇదిగో, ఇలాఉండాలి !

శానయ్య—(నిదానించి) ఒహోహో ! సరయ్యేనా ఏమిటీ! ఇంకేం ! చిక్కేలేదూ ? నేనూ మీయింటికి రావాలనే ?

సరయ్య—ఏం ఏం ?

శానయ్య—నాబుర్రలో గొప్పసంగతి ఒకటి ప్రవేశించింది. దాన్నిగురించి నీ సలహా పుచ్చుగోవాలని.

సరయ్య—అందుకు అభ్యంతరం ఏమిటి ? పరమ సంతోషం. తొందో వాడి ప్రేక్ష్యంలేకుండా కావలిసినంత మాట్లాడుకోవచ్చు.

బాగుంటుందా, బాగుండదా?

సరయ్య—ఎవరు? నువ్వా!

శానయ్య—అవునూ! నేనే! (మూతిపెట్టుకుంటూ) అనగా స్వంతం! ఈవిషయంలో నీ సలహా ఏమిటి?

సరయ్య—ముందొక సంగతి అడుగుతాను చెప్పు.

శానయ్య—ఏమిటది?

సరయ్య—నీకెన్నేళ్ళుంటాయని నీ ఊహ!

శానయ్య—నాకా! (అని ఆలోచిస్తాడు.)

సరయ్య—అవును.

శానయ్య—నాకు తెలియదోయ్! కాని, నాశరీరం కేవలం గడియారం లాంటిది. ఎన్నడూ ఇల్లా చిరుసు చీదను.

సరయ్య—అది సరేలే! కొంచెం హెచ్చుతగ్గులో నీ వయస్సు నీకు తెలియదూ?

శానయ్య—తెలియదు. మనకెన్నేళ్ళో మనం ఆలోచిస్తూ కూచుంటామూ?

సరయ్య—సరే. అల్లాయితే, మా నాన్నకీ, నీకూ మొదటి పరిచయం ఎక్కడో నీకు జ్ఞాపకం ఉందా?

శానయ్య—ఆ. పుష్కరాల్లో.

సరయ్య—అప్పుడు నీకెన్నేళ్ళూ?

శానయ్య—అప్పటి కప్పుడే నాకు అరటికొట్టు ఒప్పగునే వారు కారు.

సరయ్య—పోనీ, ఏదేళ్ళనుకో. తరువాత, నీకు ఎన్ని

పుష్కరాలు తెలుసూ?

శానయ్య— మొన్నటిదికాక, మూడు పుష్కరాల కెళ్లాను.

సరయ్య— సరి ఊరుకో. నీకు 58 దాటాయి, అధిక మాసాల్తో అరవైపై మాటలు! పన్నెండేళ్ళ బాలకుమారుడిలా మాట్లాడతావే?

శానయ్య— నీ మొహం?

సరయ్య— ఛీ ఊరుకో! ఈ లెక్క విను. నీ మాట చొప్ప నేగా నేనట్టేంది! ఇక నా అభ్యంతరం చెప్తున్నానుగా! మన్లో మనమాట—నీకు పెళ్లేమిటిరా నీ మొహం! పెళ్ళి చేసి ఎరిగో ఎరక్కో సాహసించే యువకులికి గాని, ఇన్నేళ్లొచ్చి, పెళ్ళాలోచన ఉండవలసిన సరా? ఇంతవరకూ స్వేచ్ఛగా ఉండి, ఇప్పుడు బానిసవృత్తిగుని భర్తవు కావాలనా ఆలోచిస్తున్నావ్?

శానయ్య— నేను ఒక పిల్లని నిశ్చయం చేసుకున్నాను. ఆపిల్లని నేను పెళ్ళిచేసుకుంటే, నన్ను అనేది ఎవడు?

సరయ్య— అల్లా చెప్పావ్! నువ్వు మొదట్లో ఆ మాట చెప్పందే?

శానయ్య— ఆ అమ్మాయి నా కంటికి బంగారంలా ఉంది. (తలవంచుకుని సిగ్గభినయించి) నేను ఆమెని మోహించాను.

సరయ్య—నిజంగా?

శానయ్య—నిజంగా. వాళ్ళ నాన్నని కూడా అడిగాను.

సరయ్య—ఇదోటా?

శానయ్య—అవును. ఈరాత్రే సుముహూర్తం. పగలు కొనాలి. తాంబూలాలు అయిపోయినాయి.

సరయ్య—ఓ! భేషుగ్గా ఉంది. అవశ్యం పెళ్లాడు. నా సలహా యేమిటి మధ్య?

శానయ్య—స్నేహాన్ని బట్టి సలహా కొచ్చాను. ఏమిటి నీ ఊహ? అక్కడికి నా పెళ్ళిమాట నేను అననేకూడదనా? యధార్థ విషయాలు మాట్లాడు మానేసి, మాటికి ముందు నా వయస్సు గుణించడం యెందుకూ? (మీసం దువ్వి) యిప్పుడు యేళ్ళవాళ్లే యెవళ్లాయి? సరే వయస్సు నాకొచ్చి! ఎవరొస్తారో, ఈ బస్తీలో! (అని నకిలించి బస్కీ తీస్తాడు) నాతో చమత్కారమా? ఓపికదా? పన్ను గంజీకావిడేసి నటించాలా? నాకు దంతాలు లేవా? (అని పళ్ళు దంతాలూ చూపిస్తాడు) ఏమంటావ్?

సరయ్య—నాది కేవలం బుద్ధితక్కువ. నువ్వు అవశ్యం పెళ్లాడాలి.

శానయ్య—వెనక నాకు పెళ్ళంటే మంటగా ఉండేది. కాని రెండుమూడు సబబులతో నా ఊహ మారిపోయింది. మొదటిమాట, పెళ్ళివల్ల పెళ్లాం వస్తుంది. వచ్చి, ఆర్పడం, తీర్చడం, అలగడం, ఏడవడం, లాంటి తమాషాలు చేస్తుంది. రెండోమాట, నేను పెళ్లాడకపోతే నా వంశం అంతరిస్తుంది. మూడోమాట, పెళ్లాడితే, కుర్రకుంకలు బయల్దేరి "నాన్నా నాన్నా నాకేమన్నా తెచ్చిపెట్టవ్!" అంటూ కేకలేస్తా

ఏమీ తెలియని భాషలో అడుగుతుంటారు. ఏమో! (ఆప కళ్లు మూసుకుని) నాకు అప్పుడే పెళ్ళైపోయినట్టూ, నలుగురైదుగురు పిల్లలు చుట్టూ మూగినట్టూ అనిపిస్తోంది? ఇదుగో! వీడు చొక్కాపట్టుకు లాగుతున్నాడు. (కోపంతో) ఉండరా! (నవ్వుతూ) చొక్కా చిరుగుతుంది, వొదిలిపెట్టమన్నా! మీ అమ్మదగ్గిరకెళ్ళు! యేమవే! వీణ్ణి తీసికెళ్ళు!

సరయ్య—(వెళ్ళి శానయ్య చెవులో 'ఏమయ్యా మామా' అని అరిచి, అతను కళ్ళు తెరచిన తరువాత) నిశ్చయంగా ఉంటుంది శీఘ్రంగా పెళ్ళాము. (అని వేళాకోళంగా నవ్వుతాడు)

శానయ్య—నిజంగా! నీ సలహా పెళ్ళాడమనేనా?

సరయ్య—అవును. అంతకంటె ఏంచేస్తావు?

శానయ్య—ఎవరింటి దగ్గిరో స్నేహితుడు మంచబెట్టి నాకు అమూల్యమైన సలహా దొరికింది

సరయ్య—పెళ్ళికూతురు ఎవరూ? అన్నట్టు.

శానయ్య—సీత!

సరయ్య—ఎఱుపుగా ఉంటుంది, పొడుగ్గా జడ వేసుకు వెడుతూంటుంది!

శానయ్య—అవును.

సరయ్య—రాజాలుగారి కూతురూ?

శానయ్య—మరే.

సరయ్య—చచ్చాంరా, దేవుడా!

శానయ్య—ఏం ఏం?

సరయ్యా—ఏమోలేగూ, చాలా బాగుంటుందిలే. తక్షణం వెళ్తాను.

శా—పుణ్యని ఎన్నకోడంలో నా సందేహం ఎంత అమోఘంగా ఉందీ?

సరయ్యా—సందేహం ఏమిటి? చచ్చు వాకల గొట్టావు.

శానయ్యా—ఇల్లాంటి సలహా యిచ్చినందుకు, సరే ముష్టి. ఫలాహారానికి నువ్ లేందే నాకు తోచదు. ఏదో పని తగిలిందనక, తప్పకుండా రావాలి.

సరయ్యా—(లేచి) వస్తానే.....(అని కుడివేపుకి నడుస్తాడు)

శానయ్యా—(లేచి) ఉంటాను.

సరయ్యా—వెళ్ళొస్తా. అనుకూలదాంపత్యం—ఆవిడకి యిరవై, ఈయనకి అరవై. ముసూర్మటికే బాగుందను కోవచ్చు, మూడు ముక్కలు కావచ్చు. (వెళ్ళిపోతాడు)

రంగం—2

[కాషాయి బట్ట కట్టుగుని, చొక్కా తొడుక్కుని శిఖామణి కూచుంటాడు. పుస్తకాలు ఉంటాయి.
కుడిపంచి శానయ్యావచ్చి, నమస్కరించి,
ఒక విభూతిపండు తీసి]

శానయ్యా—శిఖామణి వేదాంతిగారూ! తమరు ఈ పండు పుచ్చుగోవాలి.

శిఖామణి—నారాయణ! (అని అందుకుని అది పక్కని

పెడతాడు)

జ్ఞానయ్య—తమరు చాలా జ్ఞానులని వింటూను.

శిఖామణి—పేరు ?

జ్ఞానయ్య—జ్ఞానయ్య

శిఖామణి—(కూర్చోమని వేలితో అని) నాతో మీకు ఏం పని ?

జ్ఞానయ్య—శాస్త్ర సంవాదం కావాలండి. ఒక నిమిషానికి నాకు చాలా స్వంత విషయాలు తోచి, దాన్ని గురించి అడిగేద్దామనే వచ్చాను.

శిఖామణి—జ్ఞానయ్యగారూ! తమరు [illegible] మాట్లాడాలి. ప్రపంచం మిథ్య. అనుమానం! ఆ చేత 'నే వచ్చాను' అని మీరు అనడం తప్పు. 'నేను వచ్చినట్లు నాకు అనిపిస్తోంది' అనాలి.

జ్ఞానయ్య—అనాలి అంటారా ?

శిఖామణి—అవును.

జ్ఞానయ్య—నే వచ్చాగా! ఇంకా అనిపించడమేమిటి ?

శిఖామణి—అదే అనుమానం అంటే! మనం ప్రతీదీ అనుమానించాలి.

జ్ఞానయ్య—అనుమానించేటట్టయితే, మీరు తమరు కారా! నేను ఇక్కడ లేనూ ? మనం మాట్లాడుకోడం లేదూ ?

శిఖామణి—మీరు ఉన్నారని నేను అనుకుంటూన్నాను! నేను ఉన్నానని మీరు అనుకుంటున్నారు! మనం మాట్లాడు

కుంటున్నాం అని మనం అనుకుంటున్నాం! (చిరునవ్వుతో చూస్తాడు)

శా—మీా మొహాలా ఉంది! వేళాకోళంలోకి దిగారేం? ఉండడం, ఉన్నాం అనుకోడం, అంటూ తర్కంలో పడ్డారేం! ఈ సూక్ష్మాలు అల్లాఉంచి, వ్యవహారంలోకి వస్తాం. నేను పెళ్ళిఆడ్డం స్థిరం అయినట్లు మీాతో చెప్పాలనుకున్న, మీా సలహాకోసమున్నూ, వచ్చాను.

శిఖామణి—ఆ సంగతి నాకు ఎంతమాత్రం తెలియదు.

శాసయ్య—నే చెబుతున్నాగా?

శిఖామణి—అయితే కావచ్చు.

శాసయ్య—పెళ్ళికూతురు చాలా అందంగా, ఇదిగా, ఎలా ఉండాలో అల్లా ఉంటుంది.

శిఖామణి—అసంభవం కాదు.

శాసయ్య—ఆ అమ్మాయిని నేను పెళ్ళి చేసుగోడం తప్పా ఒప్పా?

శిఖామణి—ఏ ఒకందా పాపో ఓటి.

శాసయ్య—(మనంలో) ఓరి పిడి గుంపటిగా! తేలడేం? (పైకి) నేను ఆపెళ్ళి చేసుగుంటే నాకు శ్రేయస్సేనా అని మిమ్మల్ని అడుగుతున్నాను.

శిఖామణి—ఎమోామరి దాసికంతా ఉంది. (అని ధ్యానించడంలో పడతాడు)

శాసయ్య—పెళ్ళి చేసుగోడం తప్పా?

శిఖామణి—బహుశా.

శానయ్య—(సంభ్రమించి) స్పష్టంగా ఏడవ్వయ్యా !

శిఖామణి—నా ఊహ అదే.

శానయ్య—నాకు ఆ అమ్మాయి అంటే చాలా యిష్టం.

శిఖామణి—కావచ్చు.

శానయ్య—వాళ్ళ నాన్న ఇచ్చాను నాకు ఆ అమ్మాయిని.

శిఖామణి—అట్లా కూడా అనుకోవచ్చు.

శానయ్య—ఇప్పుడడిగేది ఏమిటంటే, ఒక వేళ తీరా పెళ్ళి చేసుకుంటే, ఆ అమ్మాయి నన్ను మోసపుచ్చదు గదా అని.

శిఖామణి—ఆమాట నిజమే.

శానయ్య—నీ అభిప్రాయం ఏమిటి.

శిఖామణి—(తల పంకించి) అలాగే)

శానయ్య—అది కాదయ్యా చవటా! నా స్థితిలో నువ్వున్నావ్ అనుకో, ఏంజేస్తావ్ ?

శిఖామణి—(సాఫీగా) అవును !

శానయ్య—నీ సలహా ఏమిటి ?

శిఖామణి—నీకు ఏది ఇష్టమో అది !

శానయ్య—నాకు మతి పోయేటట్టుంది.

శిఖామణి—అందుకు నేను కర్తనుగాను !

శానయ్య—హాహాహారి నిన్ను తగలెయ్యా !

శిఖామణి—కావలసినది కావచ్చు !

శానయ్య—చంపేస్తున్నావురా వీనుగా ! (అని కర్రతో

శిఖామణిని కొడతాడు)

శిఖామణి—ఓరి శునకా నీ కేమువచ్చిందిరా !

శానయ్య—తెగించినవాళ్ళకు సేలాపనకి బహుమతి.

శిఖామణి—ఏమి నీ పొగరా ? ఇదేనా మర్యాదా ? నా అంశిష్ఠాసని కొడతావురా ?

శానయ్య—(కాచుకుని బాసింపట్టు వేసుకుని, చిరునవ్వుతో) శిఖామణిగారూ ? తమమాట నోగణి మార్చాలి, మనం ప్రతిదీ అనుగానించాలి. "నన్ను కొట్టావు" అని అనకూడదు. "కొట్టినట్టు అనిపిస్తోంది" అనాలి.

శిఖామణి—నేను పళ్ళి పిర్యాదు చేస్తాను.

శానయ్య—(నవ్వుతూ) అందుకు నేను కర్తనుగాను.

శిఖామణి—ఇవిగో దెబ్బలు కనబడుతూంటేనే !

శానయ్య—కావచ్చు !

శిఖామణి—నువ్వే నన్ను ఇల్లా చేసింది.

శానయ్య—అందులో అనుభవం ఏమీలేదు.

శిఖామణి—నీకు వారంటు పెట్టిస్తా !

శానయ్య—నాకు తెలియదు.

శిఖామణి—నీపని పడతా !

శానయ్య—కావలసినది, కావచ్చు !

శిఖామణి—కాకపోవచ్చు !

(ఎడమ వేపుకి వెళ్ళిపోతాడు
శానయ్య కుడిపక్కకి నిష్క్రమిస్తాడు)

రంగం-3

[శాంత ఇంటిముందు వీధి. ఎదురునించి శానయ్య వస్తాడు]

శానయ్య—(ఇటూ అటూ చూస్తూ ఆలోచిస్తూ) వాళ్ళబ్బాయి చేసిన కొత్త అనుమానం జాస్తి అవుతోంది. అందుకనే శిఖామణిగాణ్ణి నాతో చెప్పొద్దని దెబ్బలు కొట్టాను. పొద్దున్నే నేను లేచే సరికి, బుడబుడక్కలవాడు వొకడొచ్చి నాకు శుభం జరుగుతుందన్నాడు. 'శుభం' అంటే ఏమిటిరా కుంకా అన్నాను. పెళ్ళి అన్నాడు. ఆ పిల్లని స్వప్నంలాంటిది అవుతుందా అన్నాను. అంటే నాకు అర్థంకాకుండా ఏదో ముక్కలుగా గబగబ లాగించాడు పైగా, నిన్నరాత్రి నాకు పెళ్ళి కలొచ్చింది! సముద్రంలో నేను కొట్టుకుపోయాను. తుపానుట. దానికి అర్థం ఏమిటో సిద్ధాంతిగారిని అడగాలి. మొదట ఈ శాంతని పిలిచి మాట్లాడాలి. పెళ్ళి జరిగినలగాయితు తిన్నగా ఉంటుందో ఉండదో దాన్ని అడిగితే తేలిపోతుంది.

(అని, మెట్లెక్కి, తలుపుకొట్టి, "శాంతా! శాంతా!" అని పిలుస్తాడు. సందు ఎదుర్నించి వెళ్లామనూ, చెప్పులు తొడుక్కుని, గొడుగు వేసుకుని, ప్రయాణఫక్కీలో శాంత వస్తుంది)

శానయ్య—(తనలో) మోహనాకారం! ఏమి అందం! ఏమి ఒయ్యారం! ఏ పూట దీన్ని చూసి పెళ్ళాడకుండా

ఉండగలదూ!

(పైకి) కాగల భర్తనైన నాకు కాగల భార్యా! ఎక్కడికి బయల్దేరుతున్నావు?

శాంత—[illegible] మీదికి నడుం.

శాస్త్రి—మీనాన్న ఇంట్లో లేరుకదూ!

శాంత—లేరు

శాస్త్రి—ఏమి! నా [illegible]! ఇంకేమి ఇక [illegible] కాలేదుం. [illegible], [illegible] నేను చెప్పినట్టల్లా వింటూండాలని [illegible] పెట్టుకోకు. [illegible] నవ్వు నాసొమ్ము. నా [illegible] నీకు చాలా [illegible]?

శాంత—ఇంకా నిను [illegible] అంటావేం! నా సంతోషానికి మేర లేదు.

శాస్త్రి—ఎంతచక్కగా చెప్పావో! (ముసి ముసి నవ్వులు నవ్వుతూ పైకి చూస్తాడు.)

శాంత—ఏమంటే, నా [illegible] స్వాతంత్ర్యం ఉన్నట్టు [illegible] నాకు స్వేచ్ఛ లేకుండాచేసే [illegible] నన్ను తీసుకొచ్చాలో ఉన్నాను. నా [illegible] నాకు ఇష్టం నాకు స్వాతంత్ర్యం కావాలి. దేవుడు, ఇప్పటికి, మిమ్మల్ని [illegible].

శాస్త్రి—ఇదేంటూ! (అనుకోకుండా తెల్లబోతాడు)

శాంత—మిమ్మల్ని పెళ్ళాడుతోంటే నాకు కావలసినంత స్వేచ్ఛ మీరు ఇవ్వలేకపోవచ్చు. "పెళ్ళాలు పిల్లాలు, భార్యలు, ఇతర వస్తువుల లాగ పడి ఉండవలసిన పదార్థాలు" అని వాదించే భర్తల జాతికాదు

మీది! మీరెక్కడా! మీరు యోగ్యులు, అనుభవజ్ఞులు.

శానయ్య—సరి సరి.

శాంత—ఒకటి నిగానుంటే, నాకు తోచదు—మీకుమల్లేనే. నేనూ మనిషినే. నాటకాలు, మీటింగులు, పిక్నిక్కులు, పార్టీలు అంటే నేనూ చెవి కోసుకుంటాను-మీకుమల్లేనే. నావంటిది మీకు దొరకడం ఉభయతారకం.

శానయ్య—(మొహం చిట్లించుకుని, తల ఊగించి) అర్ధనూ!

శాంత—మనం దెబ్బలాడుకోకూడదు.

శానయ్య—కూడదు.

శాంత—మనం ఒకర్ని ఒకరు అనుమానించకూడదు.

శానయ్య—కూడదు.

శాంత—అసగా, నేను ఎవరితోటేనా కాస్త ఇదిగా మాట్లాడుతూంటే మీరు ఒక్కరూ కూడదని మనస్సులో ఇదవకూడదు.

శానయ్య—అల్లాగే, అల్లాగే.

శాంత—మీపనుల్లో నేను జోక్యం కలగజేసుకోను.

శానయ్య—పాపం!

శాంత—నాపనుల్ని గురించి మీరు యాగీ చెయ్యకూడదు. మనకి అన్యోన్యవిశ్వాసం ఉండాలి.

శానయ్య—తెలిసింది, తెలిసింది.

శాంత—మీరెల్లానో ఊరుకున్నారేం? మీ మొహం

బొత్తిగా మాడిపోయి పొగచూరి పోతూందేం ?

శానయ్య—(చికిలించి) నాకు కొంచెం కళ్లు చికితలు కమ్ముతున్నాయిలే, తల తిరుగుతూంది.

శాంత—ఈ కాలంలో ఆ జబ్బు మామూలైంది, కాని మనపెళ్లికి, అల్లాంటి హెచ్చు తగ్గులు ఠంగున సర్దుకుంటాయి. సెలవు నాకి డ్రెస్సు బాగుండలేదు. పట్నానికి వెళ్లి, కొత్త డ్రెస్సు పుచ్చుకొని వచ్చి, బిల్లు తమకి పంపుతాను. (అని వేళ్లతో శానయ్య బుగ్గ తాటించి, చప్పున వెళ్లిపోతుంది.)

శానయ్య—(కసుబుగ్గ తను తాటుకుంటూ) ఇదేమిటీ ! ఇహను ఇది నామాట ఏం వింటుంది ? ఎంత చిక్కొచ్చింది ! ఎల్లా ఈ పెళ్లి రద్దుచేసుకోడం ? సరయ్య మాట విన్నాను కాను గదా ! శిఖామణి చెప్పినట్లు అనుమానం మంచిదిలా కనపడుతోంది. సరయ్య కనపడితే బాగుండును ! (వెనక్కి తిరిగి) అమ్మగో ! సరయ్యా !

సరయ్య—ఓయ్ ! సికోనమే ! నగలు కొంటానన్నావు. షాహుకార్ని తెమ్మన్నాను.

శానయ్య—అదికాదు, మాట !

సరయ్య—నీ చురుకు తగ్గినట్టుందేం ?

శానయ్య—కొన్ని చిక్కులు బయల్దేరాయి. నేను ఇంకా ఆలోచించవలసొచ్చింది. ఇంకా తరిస్తేగాని పెళ్లి చేసుకోను.

సరయ్య—నే వెడతాను. నాకు తీరుబడిలేదు.

శానయ్య—అది కాదోయ్ ! నాకు ఓ కలొచ్చింది.

సరయ్య—(వెళ్ళిపోతూ) అయితే ఏమంటావు ?

శానయ్య—దానికి కాస్త అర్థం చెబుతావేమో అని.

సరయ్య—ప్రశ్న కడుతో , నాకేం తెలుసు ? (అని ఎడమకి వెళ్ళిపోతాడు)

శానయ్య—స్నేహాలు ఇల్లాగే ఉంటాయి. ఇక శాంత తండ్రిని కలుసుకుని, మూర్ఖుడి ఈసారైనా తానుపెళ్ళి చూపించుకోవాలి, బాబూ ! (అని ఉసూరుమంటూ కుడిపక్కకి వెళ్ళిపోతాడు)

రంగం-4

(శాంత సెంటరియింట్లో ఒక కుర్చీమీద కూర్చుని చదువుకుంటూ ఉంటుంది. ఎడమవేపునించి చంద్రుడు వస్తాడు. శాంత లేచి, షేక్‌హాండు ఇచ్చి అతణ్ణి కుర్చీ మీద కూర్చోబెడుతుంది. అతడు, దీనంగా, కుర్చీలో కూలబడి మూలుగుతాడు)

శాంత—ఏమిటండీ, విశేషాలు ?

చంద్రుడు—ఏమున్నాయి ? నువ్వే పెద్దవిశేషం.

శాంత—అదేమిటి అల్లా అంటున్నారు?

చంద్రుడు—నాకు ఎన్నిరీముల ప్రేమజాబులు రాశావ్? ఎన్నిమాట్లు మాట ఇచ్చావ్?

శాంత—నిజమే. లేదన్నానా ఇప్పుడు మాత్రం?

చంద్రుడు—ఇప్పుడు శానయ్య సంబంధం మాటనిజమే?

శాంత—ఆ.

(కుడిపక్కకి శాంతయ్య వచ్చి, మాటలు, ఆలకించి నోరు నొక్కుకుంటాడు.)

చంద్రుడు—పెళ్ళి మాటే?

శాంత—ఊ.

చంద్రుడు—ఈరాత్రే?

శాంత—అవును.

చంద్రుడు—అవురా! (అని ముక్కుమీద వేలుంచుకుని) ఎంత క్రూరురాలవో చూడు! నాజీవితం అంతా నీకోసం పాడు చేసుకున్నాను. ధనంకూడా చాలా అయిపోయింది. ఇక విషం పుచ్చుకోవాలి

శాంత—మీయందు నాప్రేమ యథాప్రకారం గానే ఉంది, ఉంటుంది. మనం పెళ్ళాడేస్తే కాపరం సాగించడం ఎల్లా? నాదగ్గిరా కాసులేదు, మీదగ్గిరా లేదు. ధనం లేందే జగత్తులేదు. అందుకని, అతడి ధనాన్ని ప్రేమించి అతణ్ణి పెళ్ళాడతానన్నాను గాని, అతనితో కాపరం చెయ్యను. కూడా ఉంటాను! అతడూ ఆట్టేకాలం ఉండడు. (శాంతయ్య ఉలిక్కిపడి ఆగ్రహం చూపించాలి) మరి ఆరునెల్ల నాటికి అతను పైసలు. అప్పుడు నాయిష్టం, అనగా మనపెళ్ళి! (శాంతయ్యని చూసి, సిగ్గుతెచ్చిపెట్టుకుని) రండి; మిమల్ని గురించే నేను మాట్లాడుతూన్నది. మీగొప్ప చెప్పుగుంటు న్నాను.

చంద్రుడు—నువ్వన్న పెద్దమనిషి...

శాంత—అవును. ఈపెద్దమనిషే నన్ను వరించారు.

చంద్రుడు—అయ్యా! తమ వివాహసందర్భంలో తమర్ని కడుంగడు అభినందిస్తున్నాను. తమ విధేయుణ్ణని నమ్మండి. ఇంతకంటె మర్యాదగల పెళ్ళికూతురు భూమిమీద లేరు. శాంతా! ఇంతకంటె లక్షణాలుగల భర్త నీకు దొరకడు. అతని ధోరణి చూస్తేనే, గొప్ప భర్తలాగ కనిపిస్తునాడేమిటి? తమ స్నేహితుణ్ణి ఎప్పుడేనా దర్శనం దయచెయ్యండి.

శాంత—సరే. సెలవు.

(చంద్రుడు ఎడమకి వెళ్ళిపోతాడు.)

శానయ్య—మీనాన్న ఇంట్లో ఉన్నాడా?

శాంత—ఇంకా రాలేదు.

(శానయ్య కుడివేపుకి పోతాడు.)

రంగం — 5

(రాజాలుగారి యిల్లు. వీధిగది. రాజాలు పత్రిక చదువుతూ ఉంటాడు. శానయ్య కుడివేపునించి ఒక్క అడుగువచ్చి, నిలబడి, నిట్టూర్పు విడుస్తాడు.)

శానయ్య—(తనలో) ఈపెళ్ళిఉరి ఎల్లానేనా తప్పించుకోవాలి. (పైకి) ఏమండోయి!

రాజాలు—ఓ హోహో! లోపలికి దయచెయ్యండి, అల్లుడుగారు!

శానయ్య—విధేయుణ్ణి.

రాజాలు—ముహూర్తానికి చాలావ్యవధి ఉన్నట్టుంది. అప్పుడే తర్లివచ్చారా?

శానయ్య—క్షమించాలి.

రాజాలు—నాకూ తొందరగానే ఉంది, ముహూర్తం ఎప్పుడు వస్తుందా అని.

శానయ్య—నేను వేరే పనిమీద వచ్చాను.

రాజాలు—నేను అందరికీ అడ్వాన్సులు కట్టేశాను. బాజా భజంత్రీలు, పాటకులు, బూటకులు, భోజనాలు, తాంబూలాలు, అన్నీ రడీ. మా పిల్లకూడా ముస్తాబు అవుతోంది! మీరే తరవాయి.

శానయ్య—నేను...అంగీకరిస్తం రాను.

రాజాలు—పర్వాట్లేదు మీకు వచ్చేటట్టే జరుపుతాం లెండి.

శానయ్య—అది కాదయ్యా, వినిపించుకోక వచ్చావేం, నేను మరోపనికోసం వచ్చానంటూంటే!

రాజాలు—చాలు గాని, రావయ్యా,అల్లుడుకాన. (అని జబ్బపట్టుగుని కుర్చీమీద కూర్చోపెడతాడు. శానయ్య లేచి మళ్లీయెడంగా వెడతాడు.)

శానయ్య—ఒకటి రెండుమాటలు తమతో చెప్పాలి.

రాజాలు—ఏమిటయ్యా పట్టింపులూ, ఇప్పట్నించీ అలకే! బాబ్బాబు! (అని గడ్డం పట్టుగుని) ముందు వచ్చికూచో.

శానయ్య—నేను కూచోను. మొదట మీతో ఓమాట చెప్పాలి.

రాజాలు—ఒక మాటా ?

శానయ్య—అవును.

రాజాలు—ఏమిటది ?

శానయ్య—నేను, తమకూతుర్ని, నాకిమ్మని, మిమ్మల్ని లోగడ అడిగినమాట వాస్తవమే. అందుకుమీరు ఒప్పుకున్న మాట కూడా నిజమే. కాని,

రాజాలు—కాని...

శానయ్య—కాని, నేను కొంచెం ముదురు. ఆ అమ్మాయి లేత. నావంటివాడు ఆమెకి తగడు.

రాజాలు—క్షమించాలి. మీరు మాపిల్లకి పూర్తిగా నచ్చారట. మీతో సుఖంగా జీవిస్తుందిట, మాపిల్ల.

శానయ్య—కాదయ్యా ! నాకు మాచెడ్డతిక్క. అప్పుడప్పుడు నాకు పైత్యిస్తుంది.

రాజాలు—అల్లాంటప్పుడు మా అమ్మాయి జాగ్రత్తపడగల మనిషే ! ఏమీ ఫర్వాలేదు.

శానయ్య—సరేలెండి. నేను అవకరపు మనిషినని ఆవిడికి అసహ్యం వెయ్యవచ్చు !

రాజాలు—వేస్తేం ? గుణవంతురాలి యొక్క మొగుడు ఎంత అసహ్యంగా ఉంటే అంత ఎక్కువ పేరు ప్రతిష్ఠలు ఆవిడికి వస్తాయి.

శానయ్య—మీ అమ్మాయిని నాకివ్వద్దని నీకు సలహా యిస్తున్నాను. ఇప్పుడేనా గ్రహించుకో ?

రాజాలు—ఛి ! వెధవప్రాణం పోయినాసరేగాని, నేను మాట తిరగను. మాపిల్లని మీకే యిచ్చి తీరతాను.

శానయ్య—(నవ్వుతూ) పోనీ, మీరు మాట తప్పినందుకు నేను ఏమీ అనుకోను లెండి.

రాజాలు—ఒకమాట చెప్తాను వినండి. మీయందు నాకుండే గౌరవం ఎల్లాంటిదంటే, అవతల ఓ మహారాజువచ్చి మా అమ్మాయిని పెళ్లాడతానన్నా సరే, వాడికి నానేసి, పిల్ల దాన్ని తను చేతుల్లో ఉంచాలి గాని, మరోటుందా ?

శానయ్య—మీరు నాయందు ఇంత ఆదరణ చూపినందుకు కృతజ్ఞుణ్ణి. కాని, మీ అమ్మాయిని పెళ్లాడడానికి వీలులేకుండా వచ్చిందని చెప్పడానికి సాహసిస్తున్నాను.

రాజాలు—ఏమిటీ ? నువ్వు మా అమ్మాయిని పెళ్లాడవ్ ?

శానయ్య—ఆడను.

రాజాలు—ఏం ? నీకేంవచ్చిందీ ?

శానయ్య—ఏంలేదూ ! నేను పెళ్ళికితగను. పైగా, మానాన్నా, మాతాతా, మరి మా గోత్రంలో ఎవళ్లూకూడా పెళ్ళి చేసుగోడం ఆనమాయితు లేదుట.

రాజాలు—నూభాగే. ఎవరియిష్టం వారిది. బలవంతం ఎక్కడా పనికిరాదు. కాని మొదట నువ్వు మా అమ్మాయిని పెళ్లాడతానన్నావు. అంతా సిద్ధం అయింది. ఇప్పుడు నువ్వు

చాకు సాం కూడా నాకు తెలియదు.

రాజాలు—నిజంగా?

శానయ్య—నిజంగా.

రాజాలు—అల్లాయితే పెళ్ళాడు.

శానయ్య—ఆశను.

రాజాలు—(కర్రతో మళ్ళీ రొండుకొట్టి) తమ అనుజ్ఞ తరవాత యిస్తుగాని రెండి. ప్రస్తుతం మిమ్మల్ని నేను కొట్ట వలసి ఉంటుంద.

శానయ్య—కొట్టకురా, నన్ను చంపెయ్యా!

రాజాలు—నాకూ ఎంతవిచారంగా ఉంది? కాని గత్యం తరంలేదు. అయితే మీారు ఓ సమాధానం చెప్పే వరకూ మిమ్మల్ని వదలడం అశాస్త్రీయం!

(అని మళ్ళీ కర్ర ఎత్తుతాడు)

శానయ్య—ఓరి నీ మొహం ముండా, పెళ్ళే చేసు గుంటానయ్యా!

(కుడివేపునించి గబగబా సరయ్య వస్తాడు)

సరయ్య—సుముహూర్తం గావును, శానయ్యా! నువ్వు నన్ను నీ పెళ్ళికి రమ్మని పిల్చావ్! పెళ్ళంటే, దెబ్బలపెళ్ళి అనా నీఉద్దేశం?

శానయ్య—నామొదం పోదూ! స్నేహితుడికి జాలి లేకపోతే, శత్రువుకి ఉంటుందా?

(అని ఖిన్నుడై పోతాడు)

సరయ్య—ఆగండి, రాజాలుగారు ! ఏమిటిసంగతి ?

రాజాలు—సూావత్తూ సిద్ధం అయింతరువాత నా కూతుర్ని పెళ్ళాడనని కూచున్నాడు. కాని, పెళ్లాడే వరకూ నేను వారిని చాంగొట్టవలసిన అవసరం వచ్చింది.

సరయ్య—ఏమయ్యా ?

శానయ్య—కాదయ్యా, ఇంకాకా మీఅమ్మాయి చంద్రుడితో గుసగుసలాడుతోంది. నే విన్నాను. నాడబ్బుని పెళ్ళాడుతోందిటగాని, నన్ను కాదుట ! నా అనంతరం వాళ్ళిద్దరూ పెళ్ళి చేసుగుంటారట !

సరయ్య—అందుకని, నాసలహా ఇప్పుడేనా వినపడుతుందా!

శానయ్య—ఇంకావ్వి (అని లెంపలు కొట్టుగుని) న పడక పోతుందా ?

సరయ్య—(ఒక కాగితంముక్క తీసి) అల్లాఅయితే ఈకాగితం మీాద సంతకం చెయ్యి !

—(చేస్తాడు)

సరయ్య —మీా అమ్మాయిని పిలవండి రాజాలుగారు !

రాజాలు—అమ్మాయి ! (అని పక్కకి చూసి పిలుస్తాడు)

శాంత—(వస్తుంది)

సరయ్య—శానయ్యని నువ్వు డబ్బుకోసం మాత్రం పెళ్లాడుతున్నానని నీ ప్రియుడైన చంద్రుడితో చెప్పావుట, నిజమే ?

శాంత—అవాం, నిజమే !

సరయ్య—అయితే విను. శానయ్య స్థిరాస్తి నలభై

ఎకరాలు అల్లాఉండవ్. అతనికి రొఖ్ఖం నాలుగు వేలుంది ఆస్తాన్నీ నీ కిచ్చేస్తే నువ్వు అతణ్ని పెళ్లాడ్డం మానేస్తావా?

శాంత—ఆ. నాకు ఎప్పుడూ కూడా చంద్రుడి మీదే ప్రేమ.

సరయ్య—శాంతయ్య తన నాలుగువేలూ భద్రంగారనే ఒక లక్షాధికారి దగ్గిర దాచుకున్నాడు. రూపాయి వడ్డీకి అది యిప్పుడు ఆరువేలయింది. అది యావత్తూ శాంతయ్య నీకు విలియా వేశాడు. నువ్వు భద్రంగారి దగ్గిర వసూలుచేసుకో. ఇదిగో కాగితం.

శాంత—(కాగితం చూసుకుని) ఇంత గొప్ప సలహా చెప్పినందుకు మీకు మేం కృతజ్ఞులం.

సరయ్య—రాజాలు గారూ! చంద్రుడిగార్ని రమ్మని సుముహూర్తం దాటకుండా కార్యం జరపండి.

రాజాలు—(లోపలికి వెళ్లి చంద్రుణ్ని వెంటపెట్టుకుని) అమ్మాయి! రా!

(అని యిద్దరి చేతులూ కలిపి) అమ్మయ్య! ఇక [illegible] పిల్లవూ చీ నీది. (వెడుతూ తనలో) మా అమ్మాయి ఎవర్ని పెళ్లాడితేం గాని, నాకు బరువు తగ్గింది.

(రాజాలూ, శాంతా, చంద్రుడూ ఎడమవేపుకి నిష్క్రమిస్తారు.)

సరయ్య—(వాళ్లంతా నిష్క్రమిస్తూండగా) శానయ్యా! మనం మరి వెడదాం రా! (అని కుడివేపుకి జరుగుతూండగా

శానయ్య వెనకాల నడుస్తాడు. నడుస్తూ)

శానయ్య—నెత్తురూ చెమటా ధారపోసి కూడబెట్టిన డబ్బు గంగపాలు చేశావుకదా, సరయ్యా! అయినా సరేలే! నీమాట నాకు గురి!

సరయ్య—ఏంజేస్తాం! నువ్వు ఇంకా విన్లేదు కావును. భద్రంగారు లక్షాధికారి అయినా, సంపూర్ణంగా గానాలాతీశాడు. నీ అప్పుల్లో ఒక్క పిల్లిగవ్వైనా వెనక్కిరాదు. ఆ పత్రం నువ్వు ఎల్లానూ నాలిక గీసుకునేదే కదా, పోనీ వాళ్లమీద పారేయ్యనున్నాను!

శానయ్య—ఎల్లానా! మా మంచి పని చేశావు. డబ్బుపోతే పీడాపోయిందిగాని, నీ నర్మచూ అని తప్పించి యీ "వద్దంటే పెళ్లి

(నిష్క్రమిస్తారు)



ఘటన



ఘటన

["మోలియర్" రచించిన ప్రహసనాలలో ఒక దానికి ఇది అనుసరణం, చాలవరకు అనువాదం. ఇది, 7-3-1932 తారీఖున ఆర్ట్సు కాలేజీలో, యం. యస్. హెచ్. తాంప్సన్ దొర గారి అధ్యక్షతక్రింద జరిగిన సభాసందర్భంలో మొదటిసారి ప్రదర్శించారు)

పాత్రలు.

1. త్రివిక్రమం—ఒక గృహస్థు
2. నీలగిరి—కమలని ప్రేమించినవాడు
3. శానయ్య—నీలగిరికి సేవకుడు
4. కమల—త్రివిక్రమం ఇంట్లో ఉన్న కోయపిల్ల
5. పనసయ్య—నీలగిరి తండ్రి
6. హంసరాజు—పనసయ్యకి ఇష్టుడు

పాత్రధారులు.

1. త్రివిక్రమం—ఉ[illegible] సోమేశ్వరరావు
2. నీలగిరి—పుచ్చా పూర్ణానందం
3. శానయ్య—బుగ్గిరాల సత్యనారాయణ రావు
4. కమల—ఐ. భావనాచార్యులు
5. పనసయ్య—ఎన్. వెంకయ్యపంతులు
6. హంసరాజు—సోమంచి ఎగ్గన్న శాస్త్రి

రంగం-1

(కుడివేపునించి నీలగిరి ప్రవేశించి)

నీలగిరి—సరేలే, చంద్రుడూ! కాస్తో! వెనక, నేను హేమలతని ప్రేమించినప్పుడు, నువ్వూ దాన్నే ప్రేమించావు ఇప్పుడు, నేను కమలకోసం ఇదవుతూంటే నువ్వూ కమలకోసమే యాచిస్తున్నావ్! బాగా శృంగారవురారి! చూద్దాం, ఎవరు నెగ్గుతారో!

(కుడివేపునించే, శానయ్య వస్తాడు)

నీలగిరి—ఏమోయ్! శానయ్యా!

శానయ్య—చిత్తం! ఏమిటి సంగతి?

నీలగిరి—సంగతా! కావలసినంత! నా మోహవ్యాపారం! అంతా బొత్తిగా అధ్వాన్నంగా ఉంటోంది. ఇటీవల నేను హంసరాజుగా రమ్యాయిని మానుకుని కమలని మోహిస్తూంటే, చంద్రుడూ ఆపిల్లనే ప్రేమిస్తున్నాట్ట విన్నావా? వాడి దిప్పకాయి చేష్టలు!

శానయ్య—చంద్రుడా! కమలనా! ప్రేమిస్తున్నాడూ!

నీలగిరి—కళ్ళకి అడ్డుకుంటున్నాడంటే నమ్మూ!

శానయ్య—చిక్కే!

నీలగిరి—ఇంకా నెమ్మదిగా అంటావేం? అంచేత నాకు మా చెడ్డకోపం వస్తోంది. అసలు నాకు భయమేమిటిలే? నువ్వున్నావుగా నాకూ! నీతో ఎవ్వడూ ఎత్తు వెయ్యలేడు.

నువ్వు సేవక చక్రవర్తివిగాని, సాధారణ సేవకుడివా మరి!

శానయ్య—అయ్యా! ఇక మాటలు ఆట్టే ఖర్చు చెయ్యకండి. అవసరం ఉన్నప్పుడు ఇల్లానే మమ్మల్ని అందలం ఎక్కించి చిక్కుతోలగడంతోటే ఏదో చిరాకు తెచ్చుగుని చెప్పొచ్చుగు కొడతారు.

నీలగిరి—అబ్బా, సరేగాని, శాస్త్రపు కమల గురించి మాట్టాడు, నీకు పుణ్యం ఉంటుంది! ఆ అందం చూస్తే, ఆ అమ్మాయి గొప్పవంశంలోనేపుట్టి కారణాంతరంవల్ల ప్రస్తుతం త్రివిక్రమంగారి యింట్లో దాసీ అయి ఉందని అనుకుంటాను.

శానయ్య—లోపల అనుకోండి, ఈమాట చెబితే మీ నాన్న కర్రుచ్చుగుంటాడు! అసలు మీ వైఖరిచూసి ఆయన ఎప్పుడూ ధుమధుమలాడుతూనే ఉంటాడు. హంసరాజుగారి హేమలతని తమరికి ముడెడితేగాని మీకు కుదురురాదని ఆయన నాతో చెప్పాడు. ఊరూ పేరూ తెలియని కమలని మీరు ప్రేమిస్తున్నారనిగనక ఆయనవింటే ఆయనకోపం అట్టే చెలరేగిపోయి తుపానులోకి దిగుతుంది. అందులో మీరు కొట్టుగుపోవచ్చు!

నీలగిరి—చాల్లే! ఇదా! నువ్వు నాకు చెప్పడం?

శానయ్య—అహా, ఉన్నసంగతి మనవి చేశాను.

నీలగిరి—(కోపంగా) నీసంగతీ నీసలహా నాకక్కర్లేదు. నౌఖరు వాడొకడు నీతి బోధచేస్తూంటే వినే బాపతుకాదు

మంది. నాకు కోపం రావడం నీకు లాభం లేదు.

శానయ్య—(తనలో) కొంచెం అంటుకుంది (పైకి) అబ్బే! ఊరికే అన్నానండీ! సహజంగా ఉండే వ్యాపారాలు శానయ్య వద్దంటాడా! నాకు మంచితనం తప్ప రెండోది అక్కర్లేదు... అంటూ కని మీనాన్న చెప్పిన చవట మాటలు వినక, మీ మనస్సు చెప్పినరీతిగా నడవండి. ఈ ముసలిఘటాలు ఊరుకోలేక, శ్రీరంగనీతులు చెప్పి, కాలవశంచేత తమకు జాగ్రత్తగా ఉండగలసొచ్చి, యువకుల్ని కూడా అల్లా ఉండమంటూరు...నా మజాకా మీకు తెలుసు, పంపండి మరి.

నీలగిరి—ఈమాట నచ్చింది! లోగడ నేను నా బాధ కమలకి నివేదించాను. ఆ అమ్మాయి నామాట కొట్టిపారెయ్య లేదు. కాని, ఇప్పుడు చంద్రుడు ఒకడు అడ్డొచ్చాడు. అందుచేత, నువ్వు ఏం ఎత్తు వేస్తావో, ఏం వ్యూహం పన్నుతావో, ఏం బోను ఒగ్గుతావో! నీప్రజ్ఞంతా చూపెట్టి చంద్రుడి ఆట కట్టెయ్యాలి!

శానయ్య—అయితే కొంచెం ఆగండి (తనలో లాగ) ఇప్పుడు ఏలేమిటీ!

నీలగిరి—మంచి ఎత్తు

శానయ్య—అబ్బ! ఉండండీ! ఏకతొందర. నాది నిదానించే బుర్ర! ఆఁ అదీ! మీరు...కాదు... అక్కడికి వెళ్లి...

నీలగిరి—ఎక్కడికి?

శానయ్య—అది మంచిది కాదు. నేను ఒక మోస్తరుగా...

నీలగిరి—ఏమోస్తరు?

శానయ్య—అది నెగ్గదు. పో ఓపనిచేస్తే...

నీలగిరి—ఎవరు ? ఏ పని ?

శానయ్య—ఏమో ! నేనెరగను.

నీలగిరి—అబ్బ ! చెబుతావా, లేదా ? నాకు మతి పోతోంది.

శానయ్య—పోనిండి ! మీకిప్పుడు ధనం ఉండాలి. త్రివిక్రమం మన్మథప్రవర్తనం చేస్తాడు. కోమువాళ్లు వీడికి కొంతబాకీపడి యివ్వగోలేక యీపిల్లని తాకట్టుపెట్టి వెళ్లారు. అదీగాక, త్రివిక్రమం, డబ్బుకోసం తెంపగాయలూ, గడ్డీ వగైరా తినేస్తాడు. ఆడబ్బు వాడిమొహాన్ని కొడితే, ఆపిల్లని మీకి అమ్మేస్తాడు. కాని, మీనాన్న కాని యివ్వడు. మీదగ్గర దమ్మిడీలేదు. ఆగండి. కమలను దాచింది ఈగదిలోనే. అదే కిటికీ. పక్కని తొక్కివచ్చామండీ ! ఆ అమ్మాయి ఇల్లా వస్తూంది.

(ఎడమనించి, కమల వస్తుంది)

నీలగిరి—ఇట్టి దివ్యసుందర విగ్రహం నా దృష్టి పథాన్ని పడేటట్టుచేసిన ఆ దేవుణ్ని నేను ఎల్లా స్తోత్రం చెయ్యాలో తెలియటంలేదు. ఆ నేత్రాలేకదా నాకీబాధ కలిగించాయి !

కమల—నావల్ల ఇంకొకరికి బాధ కలుగుతుందని నేను అనుకోలేదు. ఒకవేళ, ఆబాధ నానేత్రాలే కలిగించినట్టైతే అది, నాఆజ్ఞ లేకుండా జరిగిన పనన్నమాట !

నీలగిరి—బాధంటే సరిగ్గా బాధేఅని నాఅభిప్రాయంకాదులే!

శానయ్య—అయ్యా ! సందర్భం మరిచిపోయి తమరు మేఘమండలంలో ఊరేగుతున్నారు. ఉన్న సంగతి మాట్లాడి తమరు త్వరగా ఇవతలండి.

(లోపల్నుంచి త్రివిక్రమం "కమలా" అని కేకేస్తాడు)

శానయ్య—నే చెప్పాలా ?

వెధవకర్మం ! ఆ ముసలాడు, పానకంలో పుడకలాగ ఇప్పుడే రావాలీ !

శానయ్య—సరే. మీరు తప్పుకోండి. ఆయన్తో నేను మాట్లాడతాను.

(గలగెరి, కుడివేపున దాక్కుంటాడు, ఎడమవేపు నుంచి త్రివిక్రమం వస్తాడు)

త్రివిక్రమం—(కమలతో) ఇవాళటికి ఎందుకొచ్చావ్ ? అవసరం ఏముంది రావడానికి ? నువ్వెవరితోనూ మాట్లాడకూడదని నేను ఆర్డరు వెయ్యలేదూ ?

కమల—అయ్యా కోపం చెయ్యకండి ! కొంతకాలంకిందట నాకు ఈ యోగ్యుడి పరిచయం అయింది. ఇతణ్ణి అనుమానించవలసిన అవసరం లేదు !

శానయ్య—వీరేనా ? త్రివిక్రమం మహానుభావులు ?

కమల—అవును.

శానయ్య—స్వామీ, విధేయుణ్ని. ఇంత పేరుగల ప్రభువుని చూసేసరికి నాకు పట్టరాని ఆనందం అవుతోంది.

త్రివిక్రమం—అయ్యా, విధేయుణ్ని. ఏమి సెలవు ?

శానయ్య—అయినా, తమరు పనిమీదవున్నట్టునారు. ఒక్క మాట చెప్తాను.... ఈవిడ పరిచయం నాకు ఉంది.

త్రివిక్రమం—అయితే ?

శానయ్య— ఈవిడికి సోది చెప్పడం తెలుసు. ఒక విషయం కనుక్కోవాలని వచ్చాను.

త్రివిక్రమం—ఏం ? నీకు మాయవిద్యలుకూడా తెలుసునా ?

కమల—మామూలు విద్యలే తెలుసును.

శానయ్య—(సకిలించి) నేను టూకీ తేలుస్తాను! మా యజమానిగారు మనస్సు పాడై ఉన్నారు.

కమల—(కళ్ళు మూసుగుని) అవును! ఒకపిల్లని గురించి !

శానయ్య—మాతల్లే, మాల్లే! నిజం, నిజం, ! ఆయన ఎల్లా గేనా ఆపిల్ల దగ్గిరికి వెళ్ళి, తన ప్రేమయొక్క తీవ్రత చెప్పాగోవాలని ఏకబాధపడుతూన్నారు. కాని, ఆయనయొక్క ప్రేమనిధిమీద ఒకశక్తి అవహించి ఉంది. దీనికితోడు ఆయనికి శత్రువు ఓడు బయల్దేరాడు. ఇప్పుడు ప్రశ్న ఏమిటీఅంటే, మా యజమానికి ఆపిల్ల దక్కుకుందా, దక్కదా ? నిజం మీనోటంట రావాలి గాని, కడంవాళ్ళ లెక్క నాకు లేదు. అందుకనే మిమ్మల్ని అడగడం.

కమల—మీ యజమానికి జన్మరాశి యేది ?

శానయ్య—కుంభరాశి గావును! మొత్తంమీద ప్రేమ చాంచల్యం లేని రాశే.

కమల—సరే తెలిసింది. ఈపిల్ల పేరుకూడా తెలిసింది.

నువ్వు మరి చెప్పనక్కరలేదు. ఇప్పుడు ఈపిల్ల కష్టాలలో ఉన్నా తన ఆత్మగౌరవం నిలబెట్టుకునే మనస్థైర్యం, కలిగి ఉంది. ఈమెగుట్టు ఇతరులు గ్రహించలేరు.

శానయ్య—ఏమండీ! జ్యోతిషంయొక్క ప్రభావం!

కమల—మీయజమాని నిశ్చలుడై సన్మార్గంలో ఉంటే ఈ పిల్ల అతనికి దక్కడంలో అసంభవం ఏమీలేదు.

శానయ్య— ఈపిల్లకి పైన ఓడు అధికారి పోగ యీడుగదా, శనిలాగ!

కమల—అదే పెద్దచిక్కు!

(నీలగిరి ఇవతలకొచ్చి వీళ్లని చూస్తాడు.)

శానయ్య—(తనలో) ఓరి, తెలివితక్కువా! పెద్ద దెయ్యంలాగ మమ్మల్ని భాటంగా ఎల్లాచూస్తున్నాడో, ఎడంగా ఏతవమంటేను!

కమల—అందుకని, నీవిప్పుడు ఏమిచెయ్యాలంటే......

నీలగిరి—(పూర్తిగా మధ్యకి వచ్చి) అయ్యా! త్రివిక్రమం గారు! క్షమించాలి, ఇతడు నానమ్మిననౌఖరు. నా ఆజ్ఞ చొప్పునే ఇతడు మీదగ్గిరకి వస్తా. నేనే ఇతణ్ణి పయించింది. (అని తనప్రజ్ఞకి తను నవ్వుకున్నట్టు నవ్వి) ఈ అమ్మాయిని గురించి మీతో మాట్లాడి, మీరు కోరినడబ్బు మీకిస్తే, మీరు ఈపిల్లని ఇచ్చేస్తారేమో కనుక్కురమ్మన్నాను.

శానయ్య—(తనలో) ఓరి, నీ మొహం తగలెయ్యా!

త్రివిక్రమం—ఇదా, సంగతి! ఇందులో ఎవణ్ణి నమ్మడం?

వీడోమాటా, వాడోమాటానూ!

శానయ్య—అయ్యా! తమరింకా ఎరగరుగావును. ఈయనకి మతిలేదండి. శలకాయలోది రానిచ్చిన్నట్టి కూడా కాదు, ఉత్త చౌ... ఎరగరూ!

త్రివిక్రమం—ఎరుగుదువులే. నేను ఎరుగున్నది నేను ఎరుగుదును. మీరు ఏదో చేసేరకమే. (కమలతో) లోపలికిపో ఇల్లాంటి సాహసాలను మరి చెయ్యకు.

(కమల ఎడమవేపుకి వెళుతుంది)

ఇక మీరేమి తుంటరిరకం! మరెప్పుడూ ఇల్లాంటి పిచ్చి పిచ్చి వేషాలు వెయ్యకండి, కోదండం తీయించగలను.

(ఎడమకి నిష్క్రమిస్తారు.)

శానయ్య—బాగా జరిగింది. న్యాయానికి ముందర్లే మొత్తగా ఉపకవలసింది పై పెచ్చు. నువ్వు అసలు గాకపోతే ఏంకొంప మునిగి పోయిందయ్యా! పైగా, లుడుంగుని చక్కా వచ్చి నే చెప్పినదంతా అబద్ధం అంటావేమిటి, తెలివి మద్దెపు చవటమల్లాగ!

నీలగిరి—నేను నిజం చెప్పాను, తప్పా?

శానయ్య—అబ్బో! చెప్పావు. ఇంతకంటె ఎక్కువ చేస్తారని ఎవడనుకున్నాడు! పప్పులో కాలెయ్యడం పోటీలో తమరిదే బహుమతీ.

నీలగిరి—ఏదో కాస్త ప్రమాదం వచ్చింది. దానికి అంత బ్రహ్మాండం చేస్తావేమిటి? ఎల్లానో కమ్ముకోలేం అంటావా!

బాబ్బాబు! నువ్వో ఏదో ఎత్తు లేపుదువ్వాలి. నేనంటే వ్యాపారం పాడవుతుందేమో! కోప్పడకు మరి. నేను పోతాను.

శానయ్య—మీరు చెయ్యగల వాటిల్లో అదే మంచిపని. ప్రస్తుతం.

(పీలిగిరి కుడివేపుకి వెళ్ళి పోతాడు. శానయ్య ఇటూ అటూ పచారు చేస్తూంటాడు కుడివేపునించే పనసయ్య వస్తాడు)

శానయ్య—దణ్ణాలండీ, పనసయ్య బాబుగారు!

పనసయ్య—మా పీలిగిరి ఏడీ?

శానయ్య—వాకీవేళ కనిపించలేదండి? అయ్యో! అబ్బాయి గారు పామాన్యలా!—...అయితే, బాబూ! మన పొలం లోంచి ఎవడో మనిషి వాడొచ్చాడు, తమకి కనపడ్డాడా?

పనసయ్య—ఎందుకొచ్చాడూ?

శానయ్య—పొలం తవ్వుతున్నారట. తవ్వుతూంటే, ఒక చోట, గునపాలు దిగడం మానేసి ఖంగు ఖంగున పైకి ఉబకడం మొదలెట్టాయిట! తీరాచూస్తే, డబ్బులు నిండిఉన్న గంగాళాలుట.

పనసయ్య—సరేలే. ఎవ్వరితోనూ చెప్పకు.

(అని కుడివేపుకి పోతాడు)

శానయ్య—చిత్తం. (అని నవ్వుతూంటాడు)

రంగం-2

(కుడివేపు వెనకనించి నీలగిరీ, ఎదరనించి శానయ్యా వస్తారు)

నీలగిరి—నేను ఓమంచి పనిచేశాను.

శానయ్య—చిత్రం. ఏమిటి ?

నీలగిరి—ఓ డబ్బుసంచీ దొరికింది. అది హంసరాజు పారేసుకున్నాట్ట. పట్టిగెళ్ళి ఇందాకా ఇచ్చేశాను.

శానయ్య—ఏడవలేక పోయారు పోదురూ! ఇందాకానే, నేనూ విన్నాను.

నీలగిరి—ఏమి పొగరుగా ఉంది నీకూ !

శానయ్య—కాకండీ ! మీనాన్నా హంసరాజూ ఎప్పుడూ కలిసి ఉంటారు. అందుకని హంసరాజుమీద ఎత్తునడపడానికి వీల్లేదు. ఇంతలో దైవాత్తూ మీనాన్న విడిగా కనిపించాడు. అతణ్ని పక్కకి తప్పించాను. తరవాత, హంసరాజుని కలుసుకుని, వాణ్ని నిమ్మళంగా ప్రేమకబుర్లలో పడగొట్టి, వదుపు కనిపెట్టి, వాడి సంచీ లాగి పక్కనిపారేసి, వాణ్ని సాగనంపిన పిదప అది తీసుకుని మనికి ఉపయోగించుకుందాం అని వచ్చి చెడితిని గదా, మీరు అది పుచ్చుకుని, "ఇదుగోసండోయ్" అంటూ ఎగడకపోతేం ? పీటచెక్కలాగ ఏమూలో కూచోక

నీలగిరి—అది నువ్వు తస్కరించి కిందపడేశావా ? అరెరె, నాకు తెలియదే ! (అని చిటికె వేస్తాడు)

శానయ్య—(తనుకూడా చిటికేసి, వెక్కిరించి, అడుతూ)

అరెరె! నాకు తెలియదే! మీకు బుర్రపోతే తెలియదు. మీరు అన్నీ తగలపెడుతూంటే, నావల్ల కాదండీ!

నీలగిరి—నేను ఇక్కణ్నించి చాలా జాగ్రత్తగా ఉంటాను! ఎరక్క అల్లా చేశాను. మరిచూడు నాప్రజ్ఞ! నువ్వు ఏదో పన్నాలి బాబ్బాబు (అని బతిమాలు కుంటాడు)

శానయ్య—సరే. ఉండండి. నాది అసలు మెత్తని మనస్సు. నమ్మినచోట సాయం చెయ్యకుండా ఆగలేను. శ్రమలేకుండా మీరు మూట ఒళ్లో పణ్నిస్తారా? అప్పుడే మరోయెత్తు వేసేశాను! మీరు మళ్ళీ అవకతవకపని ఓటిచేస్తే మాత్రం మొదటికొస్తాం.

నీలగిరి—చ ఛ. ఈమాటుచూద్దూ......ఏమిటి యెత్తు?

శానయ్య—మీనాన్నగారు స్వర్గస్థులైనా రనే వార్తవేసి పాకించి వచ్చాను—ఆతాత్తుగా ఒళ్లు కొయ్యబారి ఆవలించే శారని.

నీలగిరి—మానాన్న ఇంట్లో ఉండగానే!

శానయ్య—హంసరాజు సంచీలాగే యెత్తుకోసం పక్కకి తప్పించానని చెబుతూంటే వినరేం?

నీలగిరి—పక్కకి అంటే?

శానయ్య—పొలం పంపించాను. అక్కడ పని వాళ్ళు తప్పుతూంటే, కాసుల్తోనిండిన గంగాళాలు గునపాలకి గోచరించాయి అని ఆయన్తో అనేసరికి ఆయన అక్కడికి పరుగూ. ఆయనేకాదు, ఊళ్ళో సహాంమంది అటుధౌడూ! ఇప్పుడు

మనం మీనాన్నగారికి అంత్యక్రియలు జరిపేయత్నం చేస్తూన్నట్టు నటించాలి

ఈసంగతి హంసరాజుకికూడా చెప్పివచ్చాను. మీరు ఆచాటున నుంచోండి. నేను హంసరాజుని పిల్చి అతడితో మాట్లాడుతూంటాను. కొంతసేపటికి మీరు కూడా రండి.

(నీలగిరి కుడిపక్క దాక్కుంటాడు)

శానయ్య—(ఎడమ వేపుకి నడిచి) హంసరాజుగారూ!

హంసరాజు—ఆఁ (అంటూ, వస్తాడు)

శానయ్య—ఈవార్త వినేసరికి మీకు ఆశ్చర్యం వేసిపోయి ఉంటుంది.

హంసరాజు—అదే! విపరీతపు మరణం!

శానయ్య—ఆయనదే లోటు. ఇంత దారుణపు పనికి ఆయన్ని క్షమించకూడదు. నేను క్షమించను.

హంసరాజు—కాస్త తీసుగోడానికేనా ఆయనకి తీరుబడి లేకపోతే.

శానయ్య—మరణానికోసం ఇంత తొందరంటూ ఎక్కడా చూడలేదండీ.

హంసరాజు—పాపం నీలగిరి!

శానయ్య—ఆయన విచారంలో కేవలం మునిగిఉన్నాడు తలకాయ గోడకేసి కొట్టుకున్నాడు. తనుకూడా తండ్రితో పోతానంటాడు. తండ్రి విగ్రహం అతని కంటపడితే అతడు ఇంకా ఏమి ప్రమాదం తెస్తాడో అని అప్పుడే ఆశవాన్ని కట్టేశా

నండి.

హంసరాజు—అయ్యో పాపం! అప్పుడే ఎందుకు కట్టేశావ్? నేనింకా చూతాం అనుకున్నానే! పైగా ఒకవేళ ఇంకా జీవం ఉందేమో! ఇల్లా తొందరపడి కొందరు హత్యలుచేస్తూంటారు.

శౌనయ్య—ఆవిషయం నేను గాట్టిగా చెప్తాను! అందుచేత, నీలగిరి తనతండ్రికి అంత్యక్రియలు శుభ్భరంగా చెయ్యదల్చుకున్నాడు. అతని రాబడి మీకు తెలిసిందే. కాని, అతను, ఇంకా ఏదీ! కుర్రాడు. ఆస్తిఅంతా కాగితాల మీదేఉంది. అందుకని, తమర్ని ప్రార్థించి ఒకవెయ్యి పట్రమ్మని నన్ను పంపించాడు.

హంసరాజు—అవునవును.

(అని ఎడమవేపుకి వెళతాడు. శౌనయ్యకూడా వెంబడిస్తాడు. అప్పుడే వాళ్ళిద్దరూ వెనక్కివస్తారు ఈలోపల నీలగిరి కుడివేపు నించివచ్చి, ఎవరకూడాను, తలవంచుకుని, విచారం అభినయిస్తాడు.

హంసరాజు—ఊరుకో నీలగిరీ! మీనాన్నకి యెంతలో వచ్చింది పాపం! నరసయ్య మంచివాడేమరీ! అయితేం, మృత్యువుకి మొహమాటం ఏమిటి? పొద్దున్న కలకలలాడుతూ ఉన్నాడు.

శౌనయ్య—అయితే నేనండీ! ఒంటిగెలో బోలెడంత జరిగిపోతూంటుంది.

నీలగిరి—అయ్యో (అని ఏడుస్తాడు)

హంసరాజు—ఊరుకో వెర్రినీలం! ఇంతాచేసి, మీ నాన్న కూడా ఓ మనిషేకదా! మృత్యువుని తప్పించుగుని ఎవడు బతగ్గలడూ!

నీలగిరి—అయ్యో!

హంసరాజు—మరోటీ. మృత్యువు, నోటీసుకూడా లేకుండా, మనుష్యుల్ని లాక్కుపోతుంది. దానికి జాలేమిటి?

నీలగిరి—నాయనోయ్!

శానయ్య—మీ సముదాయింపు వ్యర్థం. ఇతణ్ని విచారం చుట్టబెట్టింది.

హంసరాజు—ఈ దుఃఖం పోదు, నాయినా. ఏదో కొంత వరకేనా మరిచిపో.

నీలగిరి—బాబోయి!

హంసరాజు—ఇదిగో. మీ నౌకరు చెప్తాడు, సొమ్ము కావాలని. ఈ డబ్బు తీసుకొని అంత్యక్రియలు శ్రద్ధగా చేసెయ్.

నీలగిరి—అయ్యో! అయ్యో!! నాయనో!!!

(అంటూ సొమ్ము అందుకుంటాడు)

శానయ్య—చూశారా! ఆ మాట అనేసరికి వీడికి విచారం వెయ్యిరెట్లు అవుతోంది.

హంసరాజు—లెక్కచూస్తే, మీకు నేను ఇంత ఇవ్వనక్కర్లేదేమో! అయితేం, నువ్వు ఇది కావలిసినంత వాడేసుకో.

నీలగిరి—అయ్యో!—(అని ఏడుస్తూ కుడివేపుకి పోతాడు)

శానయ్య—మా యజమానికి ఎల్లాంటి దుఃఖం వచ్చిం

దండీ (అని పడవబోతాడు)

హంసరాజు—శానయ్యా! శాస్త్రరశీదుముక్క నాకిప్పిస్తే బాగుండును.

శానయ్య— (వినిపించుగోకుండా) ఒక్కడే కొడుకు గూడాను.

హంసరాజు—ప్రపంచంలో ఏదీ నమ్మేటందుకు వీల్లేదు.

శానయ్య—అయ్యో ఉండండీ

హంసరాజు—శాస్త్ర ముక్క రాయించు.

శానయ్య—ఆయన ఇంతవిచారంలో యెల్లా రాస్తారూ? —ఆయన శాస్త్రాయీ పడడం—తద్దువ్వుగా మీకు రశీదు తెస్తాను. సెలవు. నాకు కూడా గుండె కరిగిపోతోంది. వెళ్ళి అతణ్ణి కలుసుగుని, పూర్తిగా రాగా ఊడితేగాని, తోచటం లేదు.

(అని కుడివేపుకి పోతాడు)

హంసరాజు—ఈ ప్రపంచంలో అన్నీ చిక్కులే.(అని ఎడమ వేపుకి వెళ్ళిపోతూండగా పనసయ్య వస్తాడు)

హంసరాజు—(కుడివేపుకి జరిగి)—వచ్చాన్నా దేవుడా? దడ పుడుతోంది! ఏమిటి! పనసయ్య మళ్ళీ బతికాడేం? (గుటక వేసి) బాబోయి! ఇతని ఆత్మకి శాంతి చాలలేదాయేమిటి చెప్మా! పోయిందరువాత పాపం ఎంత చిక్కాడో! కళ్ళు గుంటలు పడ్డాయి! నామీదకి రాకు!

పనసయ్య—అల్లా అనవసరంగా భయపడిపోతున్నావేం?

హంసరాజు—నువ్వు, కొంతదూరాన్ని ఆగి, ఎందుకొచ్చావో చెప్పు. నాదగ్గర సెలవుపుచ్చుకోడానికే ఇంత శ్రమ పడ్డా నంటావా, నాకు అంత గౌరవం అనవసరం! నీ జీవుడికి శాంతి చాలకపోతే, శాంతి చెయిస్తాను. నన్ను మాత్రం ఇలా భయ పెట్టకు.

పనసయ్య—నా కెందుకోసం వచ్చినా, నవ్వుకూడా వస్తోంది.

హంసరాజు—అయ్యో, ఏమి చోద్యం! చచ్చిన వాడికి నవ్వుకూడా ఏమిటి?

పనసయ్య—ఇదేం హాస్యమూ? లేక నీకు పిచ్చిపట్టిందా? బతుకున్న వాళ్ళని చచ్చినట్టు కడుతున్నావేం?

హంసరాజు—ఇప్పుడేగా నిన్ను కట్టేసిందీ?

పనసయ్య—నాకు తెలియకుండా నే నెల్లా పోయానుచెప్మా.

హంసరాజు—శానయ్య నీ మరణవార్త చెప్పగానే నాకు మరణం అంతపని జరిగింది.

పనసయ్య—నీకు ఇప్పుడు మెలుకువా, నిద్రా ? నువ్వునిజం గానే నన్నెరగవ్ ?

హంసరాజు—నీశరీరం వెనకటికిమల్లేనే ఉంది. కాని ఎప్పుడు ఎల్లమారుతుందో! నువ్వు లావెక్కావు, మొహం చూస్తే భయం వేస్తోంది నన్ను ఇక తటిశో వదిలిపెట్టు.

పనసయ్య—మరోఅప్పుడు దీనికంతకీ నేనూ నవ్వేసిఉందును. నామరణవార్త ఒకటీ, నా పొలంలో ధనం దొరికిందన్నవార్త ఒకటీ, ఈరెండూకుడా ఆ శానయ్య పీకుగు కల్పించాడు.

వాడు తుచ్ఛుడు, నీచుడు, లుచ్ఛా! పరమ లుచ్ఛా యెందు
కేనా తగును.

హంసరాజు—అల్లాయితే నాకు చోపీవేశాడం టావా!
పోనీ ముట్టుకుచూద్దాం. (ముట్టుగుని) పాపం వనసయ్యే! ఓరి
నా మతిమండిపోనూ! ఈ సంగతి ఎవరికోటీ అనకున్నీ, ఎదేనా
ప్రహసనం రాయగలరు నామీద! కాని, వనసయ్యోయ్!
నాదగ్గిర నాల్గిద్దరూ ఒక వెయ్యి పట్టిగెళ్ళారు, నిన్ను పాతేసి
నీకు అంత్యక్రియలు జరపడానికంటూ!

వనసయ్య—అదీ కిటుకు! నీ కర్మం! ఆ డబ్బుసంగతి నాకు
తెలియదు. నేవెళ్ళి ఈశానయ్యమీద రిపోర్టు ఇస్తే,
వాడు వొరికిస్తే, ఎంతడబ్బైనాసరే ఉరి తీయించేస్తాను.

(అని ఎడమవేపుకి వెడతాడు)

హంసరాజు—(ఒక్కడూ) ఎంతమూర్ఖుణ్ని! తుంటరిపీనుగుల
మాటలునమ్మి, ఒక్కపూటలో చూస్తూండగా బుద్ధీ డబ్బూ
కుడా నష్టపోయాను. ఇక నడవచ్చు.

(అని కుడివేపుకి వెళ్లబోతూండగా నీలగిరి వస్తాడు)

ఆఁ! నీలగిరి ఇల్లా వస్తున్నాడే.

(ఆలోచిస్తూ పచారు చేస్తాడు)

నీలగిరి—(ప్రవేశించి) ఇక ఇదెట్టి ఆ పిల్లని కొనెయ్యడమే
(అనుకుంటాడు)

హంసరాజు—(అతిదీనంగా) ఏం నాయనా! విచారం కొంత
తగ్గించుకున్నావా?

నీలగిరి—(ఇపుడు మొహం ఇంకా విచారంగా పెట్టి) ఎల్లా తగ్గుతుందీ! (అని చీదాలి)

హంసరాజు—పోయినవాళ్ళు మళ్ళీ రారు! నువ్వు అల్లానే కాస్త బండకెత్తి తిరగాలి. అయితే, చూడూ, ఓమాట చెప్పా లనుకున్నాను, ఇందాకా నీ కిచ్చినడబ్బులో కొన్ని మారనినాణాలు ఉన్నాయి. తొందర్లో అల్లా ఇచ్చేశాను మంచివి. ఇప్పుడు తెచ్చాను. ఈ కాలంలో ఎక్కడచూసినా ఫోర్జరీలే, దిక్కుమాలింది. అందుకని అనుమానించకుండా డబ్బు తీసుకోడం భయంగా ఉంది.

నీలగిరి—మారని సరుకు నాకేమీ కనిపించలేదే ?

హంసరాజు—నువ్వు కుర్రాడవు, నీ కేం తెలుసూ, నాకు తెలియాలిగానీ!

నీలగిరి—అయితే ఇదిగో మూట. పిరాయించండి.

హంసరాజు—అన్నీ యింతే ?

నీలగిరి—ఇంతే ?

హంసరాజు—అయితే సరే. అమ్మయ్యా. (అని డబ్బు దాచుకొని) మరి దయచెయ్యి. ! లుచ్ఛావేషాలేస్తావ్ నాద గ్గిరా ! రాయల్లా ఉన్నమనిషిని పట్టుకుని పోయాడంటావు ? తండ్రికే ఇంతచేసినవాడవు, నేను పిల్లనిచ్చి మామగార్నైతే, నన్నేం చేద్దువో ! నీకు పిల్లని ఇవ్వవలసిందే ? సిగ్గుబిడియాలు వద్దూ ? నడునడు (అని కుడివేపుకి పోతాడు)

నీలగిరి—(తెల్లబోయి) అప్పిడే ఎల్లా పట్టుకున్నాడు నన్ను

వీడూ!

(ఎడమవేపునించి నవ్వుతూ శానయ్య వస్తాడు)

శానయ్య—మనది, ఏం అదృష్టం అండీ? ఎవరు నెగ్గగలరు ఇల్లా? ఆరుసార్లు పురుషత్తు ఇచ్చాను ఎవణ్నైనా నెగ్గమనండి! కమలని కొనుక్కొస్తాను, ఏదీడబ్బు!

నీలగిరి—(దీనంగా) శానయ్యా! చక్రం తిరిగి పోయింది.

శానయ్య—సంగతేమిటి;

నీలగిరి—హంసరాజు, ఆ మాటలలో కొన్ని పూటాలూ, కర్ణోడాలూ ఉన్నాయి, పిరాయిస్తాను, మాట తెమ్మని కొట్టేశాడు.

శానయ్య—హాస్యమా?

నీలగిరి—నిజమే!

శానయ్య—ఒట్టు!

నీలగిరి—ఒట్టు! నాకు భయంగానే ఉంది, నీకు కోపం వస్తుందని.

శానయ్య—నాకు కోపం ఎందుకూ కమల ఖైదులో? ఉండనీ, మాననీ చంద్రుడువెళ్ళి కమలని కొనుక్కోనీ మాననీ నాకెందు కీగోల!

నీలగిరి—అప్పుడే అంత విరక్తిగా మాట్లాడితే ఎల్లాగోయ్ కాస్త్రప్రమాణం చివర్నేగా వచ్చింది నావల్లా? ఇది మినహాయిస్తే, నేను వీడుపుపార్టు బాగా అభినయించలేదూ?

శానయ్య—అందుకనే మీరు స్వంతఖర్చు మీద ఓ

మెడలు చెయించుగోండి.

నీలగిరి—సరేనోయి! తప్పైనాది. మరి నువ్వు సాయం చెయ్యకపోతే ఎల్లా?

శానయ్య—విధేయుణ్ని. నాకు తీరుబడిలేదు.

నీలగిరి—బాబ్బాబు! బతిమాలుతున్నాను.

శానయ్య—నేను విసిపించుగోను.

నీలగిరి—నువ్వు కనికరించకపోతే, నేను చచ్చిపోతాని.

శానయ్య—మహారాజులా!

నీలగిరి—కత్తి తీస్తా!

శానయ్య—దివ్యంగా.

నీలగిరి—సెలవ్. దయుంచు. శానయ్యా!

శానయ్య—సలవు. దయుంచండి, నీలగిరిగారు!

నీలగిరి—నిజమే?

శానయ్య—ఇంకా చూస్తారేం?

నీలగిరి—నే పడిచేసుగుంటే నాబట్టలు లాగ వచ్చునా?

శానయ్య—ఇదంతా నటనే అని నాకు తెలియదనా? సరే, నడవండి!

రంగం-3

[నల్లటికోటూ, తలకి ఎర్రగళ్ళ రుమాలూ, కాలికి కడియం ధరించుగుని మన్యపు వర్తకుడు వేషంలో నీలగిరి కుడివేపు నించి వస్తాడు. శానయ్య వెనకాలే వస్తాడు.]

శానయ్య— ఈ వేషంలో మీరు బాగానే ఉన్నారు.

నీలగిరి— ఈ కొత్త పన్నాగంతో నాకు కొంత ఆధారం కలిగించావు, నీధర్మమా అని.

శానయ్య— నా కోసం ఎప్పుడూ అంతే. బుస్సుమంటుంది. అప్పుడు ఢాం ఢూం అంటాను. అల్లాగంటే ఎంతో అనక పోయినా అంతే అసలు.

నీలగిరి— నేను నీ మేలు మరుస్తానా?

శానయ్య— దానికేం లెండి గాని, ఈ సాహసనక మీరు ఏదేనా ప్రమాదం తెస్తే, దాన్తో ఆఖరు! మీ వేషానికి కావలసిన ముక్కలు అంతటా వచ్చాయా, ఇప్పటికేనా?

నీలగిరి— వచ్చాయిగాని, నువ్వు త్రివిక్రమం గాణ్ణి ఎల్లా దువ్వావు? ఎల్లా బుట్టలో వేశావ్?

శానయ్య— ఏదో కబుర్లు చెప్పాను. అతని ఘోష తానాదే అయినట్టు మాట్లాడాను. అతనికి శత్రువులు బయల్దేరి కుట్ర చేస్తున్నారన్నాను. ఎన్ని అంగాలలో చేరమంటే చేరనని చెప్పానన్నాను. రోజులు మంచివి కావన్నాను. వెధవ పస్లంటే నాకు మంటన్నాను. నా డబ్బూ దస్కం యావత్తూ అతని దగ్గరే దాచుకుంటూ నన్నాను. దాన్తోటి లొంగాడు. తన గతించిన కొడుకు ఎల్లానో బతికినట్టూ, వాణ్ణి తను చూసినట్టూ తనకి రాత్రి కలొచ్చిందట, ఆ కథంతా చెప్పాడు. ఆ కథని బట్టేగా! ప్రస్తుతం మనం ఈ వేషం వేస్తూంట.

నీలగిరి— నాకు తెలుసులేస్తూ, ఇందాకా చెప్పిందే!

శానయ్య—తమతో ఎన్నిమార్లు చెబితేం, ఏ చిన్న అంశంలోనో దూరేసి ఊరుకుంటారు.

నీలగిరి—అబ్బ, ఇకనడూ! ఈ వేషంలో ఎంత సేపని ఉండడం?

శానయ్య—ఎక్కడా మరీ దురుసుగా వెళ్ళకూడదు. వెడితే ఎదురు దెబ్బలు తగుల్తాయి. తమ తల గట్టిది. ఏ సంగతీ అందులో ప్రవేశించదు; మేకు కూడా దిగదు. అందుకని మళ్ళీ వినండి.

నీలగిరి—నీకింత చాదస్తం పట్టుకుందేం?

శానయ్య—చిత్తం. వినండి. మన పన్నాగ ప్రకారం, త్రివిక్రమం వెనకటి పేరు గణపతి. అతడు మన్యంలో సువర్ణదేశంలో వజ్రపురంలో మకాం. అక్కడ ఏదో రాజద్రోహం చేసి, పట్టుకుంటారని రాత్రికి రాత్రి ఇక్కడికి లేచొచ్చాడు. ఆ వచ్చేటప్పుడు పెళ్ళాన్నీ, కొడుకునీ, కూతుర్నీ వొదిలేసివచ్చాడు. వచ్చిన కొద్దిరోజులకే భార్యా, పిల్లా, తప్పిపోయినట్టు తెలిసింది. ఎన్నాళ్ళకీ వాళ్ళు రాలేదు. అల్లాంటి విచారంలో కొడుకుని దగ్గిర ఉంచుకొని భరించలేక, సింహపురం ఉత్తరం రాసి, ఆ పసిబాలుణ్ణి అక్కడ చదువుకి పెట్టాడు. ఇది జరిగి ఇప్పటికి 15 ఏళ్లు అయింది. ఇదీ అతని కథ!—ఇక మన సంగతి! మీరు సువర్ణదేశపు వర్తకులు. ఆయన కొడుకుని తమరు చూసినట్టూ, ఎరిగి ఉన్నట్టూ, ఇప్పుడు నాటకం ఆడాలి. ఆయన భార్యనీ కూతుర్నీ కుడా బానిస స్థితిలోంచి తమరు

డబ్బోసి విడిపించినట్లు చెప్పాలి. మరి మీరు కూడా ఎందుకు తీసుకు రాలేదంటే, తొందర పనిమీద ముందు నే వచ్చేశాను నా వెంకాలే వాళ్ళు బయల్దేరుతారు, అనిచెప్పాలి. ఇప్పుడేనా పాఠం బాగా తెలిసిందా? ఎదో దిక్కుమాలి జవాబుచెప్పి మళ్ళీనాకు పీక మీదికి తెస్తారా?

నీలగిరి—ఇన్ని మాట్లు చెప్పడం శుష్కదండక! నాకు మొదటిసారే తెలిసి పోయింది.

శానయ్య—అల్లాయితే నే వెళ్ళి ఉపక్రమిస్తాను.

నీలగిరి—మాట మాట! ఆయన కొడుకు ఎల్లా ఉంటాడో వర్ణించమని ఆయన అడిగితే?

శానయ్య—కష్టమేముంది! కాని ఒక సంగతి లెండి. ఆ అబ్బాయి చిన్నప్పటికి మళ్ళేనే కూచున్నాడా ఏమిటి మారకుండా? ఎదో బాగానే ఉన్నట్టు వర్ణించుకుపోండి.

నీలగిరి—అల్లానే! అయితే, నన్ను ఒక వేళ ముసిలాడు ఆనవాలు పట్టి పోల్చేస్తే!

శానయ్య—ఈ సంగతి చెప్పానుగా! మీ జ్ఞాపకం పడిసినట్టే ఉండండి! మిమ్మల్ని ఒక్కమాటుగా, అతను చూసింది! పైగా, ఈ గడ్డం, వేషం ఇవన్నీ ఉన్న మీదట, నేనే మిమ్మన్ని పోల్చుగోలేక పోతున్నాను, ముసిలాడి వశమా?

నీలగిరి—అవును, నిజమే. కాని, సువర్ణదేశంలో, ఏ భాగంలో?

శాసయ్య—అబ్బ ! చివరకి మీరు అంతా తగలేస్తారు ! —పశ్చిమభాగంలో.

నీలగిరి—ఆ ఊరు పేరు ఏమిటంటే ?

శాసయ్య—ఇది నెగ్గే వ్యాపారం కాదు. బండాపురం ! నన్ను నయమన కదలనీయడు అంతా వచ్చినట్టాను. ఊరు పేరేనా జ్ఞాపకం లేదు, డజనుసార్లు చెప్పినమీదట !

నీలగిరి—సరే. రెడీ, నడు.

శాసయ్య—ఈ మూటేగా సజావుగా ఉండండి. మీ స్వంత వైత్యం ఇందులో కలపకండి.

నీలగిరి—అబ్బ, ఊరుకో, ఎప్పుడూ నీకు అనుమానమే.

శాసయ్య—జాగ్రత్త ! ఆ అబ్బాయి పేరు, ప్రసాదు—చదువు సింహాపురంలో—గురువు రామోజీ—త్రివిక్రమం వెనకటి పేరు గణపతి!

నీలగిరి—ఏమిటదీ ! నేనక్కడికి వాజమ్మననా, చవటననా ?

శా—ఆ, వాళ్లకి చేరువేమో అని.

(శాసయ్య ఎడమపక్కకి నడిచి, త్రివిక్రమంగారిని పిలుస్తాడు. త్రివిక్రమం వస్తాడు)

శాసయ్య—వీరేనండి, నేను తమతో చెప్పిన వర్తకులు.

త్రివిక్రమం—మంచిది. నాకు తిరిగి మంచి రోజులు రావడానికి కారణం దేవుని దయ.

శాసయ్య—మీరు కలగన్నారు, సామాన్యులా ! కలలు అబద్ధం అనేవాళ్ళని ఇప్పుడు ఏం చెయ్యాలి ?

త్రివిక్రమం—(సీలగిరితో) అమ్మా! మీ ఋణం నేనెట్లా తీర్చుకోగలను? నాకు శుభవర్తమానం చెప్పడానికి వచ్చిన దేవదూతకి నే నేమి ప్రత్యుపకారం చెయ్యగలను?

సీలగిరి—స్తోత్రాలు అనవసరం.

త్రివిక్రమం—(శానయ్యతో) ఈ సువర్ణ చేస్థుడులాంటి వాణ్ణి ఎక్కడో చూశాను గయ్యా, శానయ్యా! జ్ఞాపకం చాలకుండా ఉంది!

శానయ్య—నేనూ ఇప్పుడు ఆ మాటే మీతో అనాలీ అనుకుంటూంటే మీరే అన్నారు. మనిషిని పోలిన మనిషి ఉంటూంటాడు.

త్రివిక్రమం—అల్లాయితే, మా శత్రువు మీకు కనిపించాడూ?

సీలగిరి—నిత్యం. కనిపించాడండి, త్రివిక్రమంగారు.

త్రివిక్రమం—తన సంగతి మీతో చెప్పాగని, నన్ను గురించి కూడా మీ దగ్గర ముచ్చటించాడేం?

సీలగిరి—ఆహా! ఓ లక్షసార్లు మిమ్మల్ని వర్ణించాడు.

శానయ్య—(సీలగిరితో) అబ్బ! అన్నిసార్లెందుకూ? కొన్ని తగ్గించకూడదూ!

సీలగిరి—మీ రిప్పుడు సరిగ్గా ఎల్లా ఉన్నారో అల్లా, విగ్రహం, మొహం, రీతి, అచ్చంగా ఇల్లానే వర్ణించాడు.

త్రివిక్రమం—(అనుమానిస్తూ) అప్పటికి వాడికి ఆరేళ్ళ వయస్సున్నగదా, ఎల్లా వర్ణించగలిగాడు నన్నూ?

శానయ్య—పేగు సంబంధం గనక మీ విగ్రహంయొక్క ఛాయ ఆ కుర్రాడి హృదయంమీంద అల్లా ముద్దర కొట్టినట్టు ఉండిపోతుంది.

త్రివిక్రమం—సరే చాలు. ఆ అబ్బాయి ఎక్కడ ఉండగా వొదిలిపెట్టి వచ్చారు మీరూ ?

నీలగిరి—వంటాపురం !

త్రివిక్రమం... ఆ దేశంలో ఈ పేరే వినలేదేం ?

శానయ్య—(తనలో) హారి, త్యాష్ట్రిం! (త్రివిక్రమంతో) తమకు తెలియలేదు గావును. అతని ఊహ "బండాపురం" "బ" అన్నా "వ" అన్నా ఒకటే కాదూ! అదీ! "డ" అనే అక్షరమే కటువుగా పలికితే "ట" అవుతుంది.

త్రివిక్రమం—అదా ! నాకు చెబితే గాని తెలియలేదు స్మీ. "మానాన్న ఫలానా ఊళ్ళో ఉన్నాడు, మీరు వెళ్ళి కలుసుకోండి" అని మీతో అన్నాడా, మావాడు ?

శానయ్య—(తనలో) సమాధానం చెప్పకుండా దిమ్మెలా నుంచున్నాడు. (చేతులు తిప్పి నీలగిరికి కొన్ని సంజ్ఞలు చేసి, అసంగతి త్రివిక్రమం కనిపెడుతూన్నట్టు గ్రహించి, చెడీలో చెయి తప్పుతూన్నట్టు అభినయించి) చిన్నప్పటి చెడీ జ్ఞాపకం వచ్చింది. అప్పుడు చెడీలో నే ఎరుగున్నంతవరకూ, నాకు చాలిన చెయ్యిలేదు అనుకుని, చెడీరంగంలోకి దూకేటప్పుడు అందరూ నాకు మొక్కి మరీ వెళ్లేవారు. నా బహుమతులు చాలా భాగం చెడీవే.

త్రివిక్రమం—అప్పటి నీ చెడీసంగతి, ఇప్పుడు నాకెందుకులే! (నీలగిరితో) నాకుఅప్పట్లో ఏం పేరని అన్నాడు, మాఅబ్బాయి, మీతో?

శానయ్య—(రాగధోరణిగా) గణాపతీగ అలఅ ఆను, దేవునికి మీాయందు ఎంతదయ!

నీలగిరి—అదీ, మీా పేరు. ఇప్పటిది అరువు పేరు.

త్రివిక్రమం—అయితే, తను ఏడూళ్లో పుట్టినట్టు చెప్పాడు, మావాడూ?

శానయ్య—వజ్రపురం నుంచి దేగాని, కొన్నాళ్ళకి విసుగుపుట్టచ్చు!

త్రివిక్రమం—అబ్బా, ఏమిటయ్యా! చెవికింద, ఏక లొడ లొడా!

నీలగిరి—అతను పుట్టింది వజ్రపురంలో!

త్రివిక్రమం—చిన్నప్పుడు చదువుకి అతణ్ణి ఎక్కడికి పంపించానన్నాడు?

శానయ్య—(గుండె బాదుకుని) పాపం! ఆగుతున్నాడు, చూశారూ, రామోజీ!-సింహాపురం కాపురస్తుడు—అతడు మీా అబ్బాయికోసం ఎంత పాటుపడి ఉంటాడో!

త్రివిక్రమం—ఊరుకోమంటే!

శానయ్య—(తనలో) ఈ సంభాషణ ఇంకాస్సేపు జరిగితే, కొంప గుండమే.

త్రివిక్రమం—ఇంకా వాళ్ళ వృత్తాంతం చెప్పండి!

శానయ్య—(ఆవలించి) ఈ వేళ నాకిదేమిటో గాని, ఏక ఆవలింతలు! (అని చిటికేస్తూ) అయ్యో! త్రివిక్రమం గారు! వారు పొద్దున ఎప్పుడో వచ్చారు. కాస్త ఫలహారం అయింతరువాత మళ్ళీ కనుక్కుందాం.

నీలగిరి—నాకు ఏమీ ఫలహారం అక్కర్లేదు.

శానయ్య—ఎంతమంచి వాడవయ్యా! నెత్తిగాడా! నీ ఆకలే నువ్వెరగవ్!

త్రివిక్రమం—లోపలికి రండీ, అర్థాయితే.

(అని వాళ్ళిద్దర్నీ ఎడమ వేపుకి తీసుకుపోతాడు)

రంగం-4

[ఎడమ వేపునుంచి శానయ్యా, నీలగిరీ కాఫీ వగైరాలు స్వీకరించి వస్తూన్నట్టు వస్తారు)

శానయ్య—ఇల్లాంటి దారుణ ప్రమాదాలు చేస్తూంటే మన పన్నాగం వీధిని పడుతుంది.

నీలగిరి—ఏమిటోయ్, అస్తమానం, వెధవకోప్పద్దం నువ్వూనూ! ఏమిటి నువ్వు తగాదా పెట్టేసీ? ఈ వేషం అంతా నేను మెడల్సు పొందేటట్టు అభినయించలేదూ?

శానయ్య—మాటల్లో అవకతవక పోనీ సర్దుకు ఏడిచా ననుకోండి. చేష్టల్లోనూ అంటే? ఎంత ప్రేమ ఉంటేమట్టుకు! గుంభన అక్కర్లేదూ?

నీలగిరి—నా అంత గుంభనగా ఎవ్వడూ ఉండలేడు. నేను

కమలంతో మాట్లాడందే?

శానయ్య—మాట్లాడకపోతే సరా? కాఫీ తాగివచ్చిన కాన్నే పట్లోనూ, సంవత్సరంలో కలిగించవలసిన అనుమానాలు కలిగించేశారు.

నీలగిరి—ఏం జేశారమూ?

శానయ్య—(వెక్కిరిస్తూ) ఏం జేశానమ్మా! ఏం జేశానో ప్రతీవాళ్ళకీ తెలిసిందే. బల్లదగ్గరికి కమలవచ్చి కూర్చున్నది లగాయితూ రెప్పవెయ్యకుండా ఆపిల్లని చూడడమే. కడం వాళ్ళ మాటలు మీరు వినిపించుకోనేలేదు. ఆ అమ్మాయికి దాహమైతే, మీరు తాగడం- ఆగ్లాసే తోలవకుండా పుచ్చుకుని. ఆపిల్ల ఏదేనా ఏరి పారేస్తే, అది మీప్లేటులో వేసుకున్నారు. సరి, బల్లకింద మీకాళ్ళు ఊరుకున్నాయా? కుడిపాదం పెట్టి ఆపిల్లపాదం తొక్కారు. తొక్కడంలో పరాధ్యానంగా, అనుసింగాడి పాదం మూడుసార్లు అదిమారు. ఆయన, ఏమిటో తెలియక, కుక్కల్ని చచ్చేట్టు కొట్టించాడు. ఇవేనా అక్కడ చెయ్యవలసిన చేష్టలూ? నాకు చెమటపట్టి, వచ్చినంతపనిజరిగి, ఇవతల ఎప్పుడు పడుదునా అని కూర్చున్నాను.

నీలగిరి—సరే నువ్వు ఇంతగా గోలెత్తుతున్నావు గనక, ఇకముందు ముందు జాగ్రత్తగా ఉంటాను, చూడు.

శానయ్య—పోదురూ! మీరు జాగ్రత్తగా ఉంటారు, నేచూస్తాను. రొండూనిజమే!

(ఎడమవేపునుంచి త్రివిక్రమం వస్తాడు.)

త్రివిక్రమం—(వచ్చి) రహస్యమా?

శానయ్య—అబెబ్బే! మీరా కుఱ్ఱాడి వయినమే మాట్టాడు తున్నామండీ!

త్రివిక్రమం—మీకు దయఉండబట్టి ! (' లగిరితో') వీరితో రెండు ముక్కలు మాటాడాలి, సెలవా ?

నీలగిరి—సరే.

(త్రివిక్రమం శానయ్యని ఎడమవేపు ఎదటికి తీసుగొస్తాడు)

త్రివిక్రమం—నేను లోపలికి ఎందుకు వెళ్లొచ్చానో తెలుసా ?

శానయ్య—తెలియదు, చెప్పండి.

త్రివిక్రమం—మాదొడ్లో, చెట్టు ఓటుంది, తాతల్నాటిది. దానికొమ్మ ఒకటి కొట్టి దాల్లోంచి (అభినయిస్తూ) ఇంత లావుకఱ్ఱ చెక్కాను. దాంతో ఇద్దర్ని వీపుమీద ఉతకాలి! అదిచాలా అందంగా, ముళ్లు ముళ్లుగా, బరువుగా ఉంది.

శానయ్య—(కొంచెకొంచెం నవ్వుతూ) ఇంత శ్రమా ఎవరినిమిత్తం ?

త్రివిక్రమం—ముందు, నీనిమిత్తం తరువాత, ఈవర్తకుడి వేషంలోవచ్చిన బండి నిమిత్తం.

శానయ్య—(దీనంగా మొహంపెట్టి) ఏమిటి ? వాడు వర్తకుడు కానేకాడూ ?

త్రివిక్రమం—ఛీ, నోరుముయ్ ! వాడేలన్నాట్ట !-కమలు దగ్గిర సెలవు పుచ్చుకుంటూ—చుట్టుపట్ల ఎవరూ

వినరనకుని—"కమలకోసమే వేషంలోవచ్చాను" అని చెప్పాడట, మూడాసీది వింది.

శానయ్య—చూశారా, ఎల్లావచ్చిందో! ఈమాటే నిజం అయితే, వాడుముందు నన్ను దగా చేశాడన్నమాట.

త్రివిక్రమం—ఆమాట ఋజువుచెయ్యి! వాణ్ణి చావ గొడదాం! రా!

శానయ్య—ఉండి సారి! (తనలో) ప్రతీదీ తగల పెడుతూంటే, ఇదే బహుమతీ!

(ఇద్దరూ చెరో కర్రా పుచ్చుకొని, నీలగిరివేపు వెడతారు.)

త్రివిక్రమం—ఇదేనా పెద్దమనిషితరహా! వేషాలేసి మర్యాదస్తుల్ని వేళాకోళం చేస్తావ్?

శానయ్య—వాళ్ళబ్బాయిని చూశానంటూన్, ఎల్లాగో ఇంట్లో ప్రవేశించడానికీ?

త్రివిక్రమం—(నీలగిరిని కొట్టి) అవతలికి పో తక్షణం!

శానయ్య—(తనుకూడా నీలగిరిని కొట్టి) ఇంకా పోవేంరా? అల్లాచూస్తావేం? శపుంగా?

నీలగిరి—(శానయ్యకేసితిరిగి) అయ్యో! అయ్యో! ఓరిలుచ్చా!

శానయ్య—నగాచేస్తే ఇంతేశాస్తి!

నీలగిరి—ఓరి శుంఠా! పెద్దమనిషివి ఇల్లా!...

శానయ్య—పో పో! లేకపోతే నిన్నిప్పుడు కొట్టానంటే మళ్ళీ...వెళ్లాలి...

త్రివిక్రమం—(శానయ్యతో) చాలే! ఆగు! ఇప్పుడు నాకు నచ్చింది. నువ్వు లోపలికి రా.

(అని ఎనకకి వెడతాడు.)

శానయ్య—పిల్లో ఇంకా కొంతదూరం కొట్టి వస్తాను. పదండి.

(కుడివేపు చిరచిరలాడ గిరగిర తిరిగినట్టు నటించి)

శానయ్య—ఓసనాటు అనుకుంటాను కోపం రాదనుకన! నీవు ఎలాఉన్నట్టు!

నీలగిరి—ఛీ! తుంటరిపీనుగా! నాతోటాడొచ్చావ్, పైగాను!

శానయ్య—నాకూ మీమీద కోపం పోయింది.

నీలగిరి—నీకు రెట్టుకి రెట్టు బాకీ తీర్చుస్తాలే!

శానయ్య—ఇంకా మీరే చేతులారా చేసుకున్నారు

నీలగిరి—నేనా?

శానయ్య—అవును. కమలతో మీరు వాగేటప్పుడు త్రివిక్రమంగారి దాసీది, సంగతంతా విందట!

నీలగిరి—పోనీ అది నా ఖర్మం! పిచేశ దెబ్బల ప్రారబ్ధం ఏమిటి నాకు?

శానయ్య—నన్నేం చెయ్యమన్నారు? అల్లాచేస్తేగాని, అనుమానం నామీదుంచి తప్పించుకోలేక పోయాను నేను.

నీలగిరి— పోనీ, అల్లాంటప్పుడు నువ్వు నన్ను నిమ్మళంగా నేనా కొట్టకూడదూ?

శానయ్య—ఆ త్రివిక్రమంగారు నాదగ్గిరే ఉండి చూస్తూంటే

నిమ్మళంగా పెళ్లాకొట్టడం? నా బుర్ర తీసెయ్యడూ? అదీగాక, మీరు చేసిన అభావచేష్టల్లో నేడ్డ పల్లికి తిమకి ఒహాటుమతీ ఇవ్వడానికి నాకుదొరికిన అవను ఇదిగదా, నన్నెల్లా ఊరుకో మన్నారూ? శ్రీయముగ్గు, అయిందేదో అయింది. నామీద మీరు కసి మానుకుంటే, నేను మరో ఉపాయం చెబుతాను. ఈపాటికి మీరు అగడ్డం తీసెయ్యండి.

(ఎడమవేపునించి, పనసయ్యా, హంసరాజూ వస్తారు. వస్తూ, ఒకరిముఖం ఒకరు చూసుకుని నవ్వుకుంటారు)

పనసయ్య—ఎవరది? ఓరీ! నీలగిరి! ఆవేషం ఏమిటి? వీడితో వద్దంటే నువ్వు మానవేం?

శానయ్య—ఇదేమిటండీ పంతొ్యా! కమలమ్మగారికోసం ఈయన వేషంమీద పెడితే, త్రివిక్రమంగారు ఈయనకి బాగా దేహశుద్ధిచేశారు. కావలిస్తే పిలిచి కనుక్కోండి, నాకు తెలియదు.

పనసయ్య—నిజమే?

శానయ్య—ఒట్టండీ!

పనసయ్య—అల్లాయితే ఉండు. త్రివిక్రమం! ఇల్లారా!

(ఎడమవేపునించి త్రివిక్రమం వస్తాడు)

త్రివిక్రమం—పనసయ్యా! హంసరాజుకేసిచూసి) ఇదిగో! ఏమిటి విశేషాలు!

పనసయ్య—నేనూ హంసరాజూ బజారెళ్లాం. అక్కడి సంగతి చెప్పవోయ్!

హంసరాజు—ఇద్దరుకోయవాళ్లు-ఆడవాళ్లు-ఒకళ్లని ఒకళ్లు

దుమ్మెత్తిపోసుకుంటున్నారు. వాళ్లది మన్యంట. అందులో ఒకర్తె, "గణపతిగారి పిల్లని నేను పెంచుకుంటూ ఉంటే, నువ్వు తస్కరించి, ఎక్కడో అమ్మేశావుట" అని రెండోదాన్ని తిట్టింది. తరవాత వాళ్లు కలియబడి, ఒకర్ని ఒకరు రక్తప్రవాహాలయేటట్టు రక్కుకుని చావుకి సిద్ధం అయ్యారు.

పనసయ్య—దాన్నిబట్టి ఈకమల నీకూతురే అని మేం స్థిరపర్చుకున్నాం.

త్రివిక్రమం— (అతి సంతోషముతో) నిజమే! నిజమే అమ్మా!

(ఎడమవేపునించి కమలవస్తుంది)

త్రివిక్రమం—తల్లీ!

కమల—నాయనా !

త్రివిక్రమం—దేవుడికి మనమీద ఎంతదయ వచ్చిందో విన్నావా?

కమల—వారు చెబుతూండగా , ఇంట్లోంచి విన్నాను.

వనసయ్య—కమల త్రివిక్రమం కూతురుగనక, మా నీలగిరి ఆపిల్లని పెళ్లాడ్డం నాకిష్టమే !

త్రివిక్రమం—నాకూ ఇష్టమే.

కమల—నాకూను.

నీలగిరి—నేచెప్పిందీ ఆమాటే!

శానయ్య—నాకు పూర్వంనించీ ఇష్టమే. ఇంతకాలం ఇందుకోసమే మేం యత్నిస్తూంటే, ఇది తప్పన్నారు. గొప్పవారె

కి ఒప్పుఅయితే, తప్పులన్నీ ఒప్పులే.

హంసరాజు——మరి వివాహయత్నాలు చెయ్యండి మా హేమలతని చంద్రుడికిస్తున్నాను. ఆపెళ్లి ఈవేళే!

శానయ్య——అందుకు అభ్యంతరమేమిటి, నన్ను ఏ పిల్లా వరించదుగాని! ఏంచేస్తాం! కానీ! నేను ఈవిషయంలో ఎంతో ఆరిందా ఎత్తులు వేస్తోచ్చినా, ఈసంబంధం నాకు అనుమానంగానే ఉండేది, అసంభవం అనిపించేది. అయితేం? ఇంతకూ ఘట !!!!
